THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

# గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

**గోలకొండ పత్రిక చందా రేట్లు**

| | |
|---|---|
| సంవత్సరానికి | రు. 27-00 |
| అర్ధ సంవత్సరానికి | ,, 14-00 |
| 3 నెలలకు | ,, 7-00 |
| విడిగా కాపీ | 7 పైసలు |
| ఆదివారం సంచిక | 10 పైసలు |

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

నంపుటి 18 సంచిక 184 | హైద్రాబాదు మంగళవారం 13 జులై 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం B 92

## ఉత్తర వియత్‌నామ్‌కు సోవియట్ సహాయం

హాంగ్‌కాంగు, జులై 12

ఉత్తర వియత్‌నామ్ రక్షణశక్తిని పెంపొందించుటకయి సోవియట్ యూనియన్ ఉత్తర వియత్‌నామ్‌లు ఒప్పందం చేసుకున్నవని ఉత్తర వియత్‌నామ్ వార్తా సంస్థ తెలుపుతున్నది.

సోవియట్ ఉత్తర వియత్‌నామ్ ప్రాతినిధ్య ప్రతినిధులు మాస్కోలో నేడు సంతకాలు చేసిన ఈ ఒప్పందాన్ని అనుసరించి ఆయుధ మరియు ఆర్థిక సహాయాన్ని రష్యా ఉత్తర వియత్‌నామ్‌కు ఇవ్వగలదు.

# కచ్- సింధు సరిహద్దు ఎల్లలను నిర్ధారించడమే ప్రస్తుతాంశం

## బాడవంతా కచ్ భూభాగంలోనిదే నని ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటన

### ట్రిబ్యునల్ ముందుంచడానికి తగు సాక్ష్యాధారాలుకలవు

న్యూఢిల్లీ, జులై 12

కచ్ ప్రాంతం గురించిన ఇండియా- పాకిస్తాన్ దేశాల వివాదం ముఖ్యంగా అంతర్జాతీయ సరిహద్దుల్ని నిర్ధారించడం, గుర్తులు వేయడమూనని ఈవేళ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధాని శ్రీ లాల్‌బహద్దురుశాస్త్రి వివరించినట్లు తెలుస్తున్నది. ట్రిబ్యునల్ ముందుంచడానికి భారత ప్రభుత్వానికి గట్టి సాక్ష్యాధారాలున్నాయని అయన పేర్కొన్నారు.

మొత్తం బాడన ప్రాంత మంతా కచ్ భూభాగంలోనిదే, కచ్ ప్రాంత మంతా 1947 లో గుజరాత్ లో లీనమయింది. ఈ ప్రాంతములోని అంతర్జాతీయ సరిహద్దు కచ్- సింధు సరిహద్దు. ఈ కచ్ ఒప్పందం ఇండియా- పాకిస్తాన్‌ల మధ్యగల యితర వివాదాల పరిష్కారానికి నమూనా కాగలదనుకోరాదని కూడా ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

కచ్ ఒప్పందాన్ని గురించి ప్రధాని శ్రీ శాస్త్రి నేటి సమావేశములో విపులీకరించారు,

చర్చల అనంతరం ప్రధాని కావించిన పరిస్థితి వివరణను. ప్రభుత్వము గయికొన్న చర్యను ఆమోదిస్తూ కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గం నిర్ధారించినట్లు పార్టీ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. సమావేశములో కచ్ ఒప్పందం తీవ్రవిమర్శకు గురయినట్లు తెలుస్తున్నది కూడా.

నేటి ఈ సమావేశం 2 గంటల 15 నిమిషాలు జరిగింది. కచ్ ఒప్పందంపై చర్చమాత్రమే కాక సమావేశానికి ప్రధాని తన కైరో, అట్టావా, లండన్ చర్చలవివరాలను నివేదించారు. ఈసమావేశానికిదేశాంగ వ్యవహారాల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్, రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా కూడా హాజరయినారు.

కచ్ ఒప్పందం ప్రకారం ట్రిబ్యునల్‌లో ఎవరెవరుంటారన్న విషయంపై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సభ్యులు సవాళ్ళు వేశారని తెలుస్తున్నది. డింగ్-సురై ప్రాంతంలో పాకిస్తాన్ గస్తీ ఏర్పాటుకు ఒప్పుకున్నందుకు కూడా పలువురు ప్రశ్నించారు. ఒప్పందములో కచ్ బాడవలోని ప్రాంతాలకయి పాకిస్తాన్ లైయింను చేర్చినందుకు విమర్శించినట్లు తెలుస్తున్నది. ట్రిబ్యునల్‌లో ముగ్గురూ విదేశీయులే ఎందుకుండాలనీ ఉభయదేశాల నుండి ఒకరొక్కరుండి మరొకరు అధ్యక్షులుగా ఎందుకుండరాదనీ కూడా సభ్యులు ప్రశ్నించారు. ఉభయ దేశాల ప్రతినిధులు ఒకొక్కరుంటే అప్పుడు నిర్ణయాధికారం కేవలం అధ్యక్షుని ఓటు మీదనే ఆధారపడి ఉంటుందనే అభిప్రాయముతోనే ముగ్గురూ విదేశీయులుండేట్లు ఏర్పాటయిందని ప్రధాని వివరించారు. ఈ ఒప్పందం యితర వివాదాలకు నమూనా కాజాలదనీ ఏ వివాదపు బాగోగులు- చరిత్రా దానిదే అవుతుందనీ ప్రధాని పేర్కొన్నారు. డింగ్- సురయిప్రాంతములో పాకిస్తాన్ గస్తీ మరతును గురించి వివరిస్తూ శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి ఇంతమాత్రాన అంతర్జాతీయ సరిహద్దు నిర్ధారణకు ఆటంకం ఏమీ రాజాలదన్నారు.

పాకిస్తాన్ కచ్- సింధు సరిహద్దును 1947లో గాని 1960 లో గాని నిర్ధారించబడలేదని వివాదం తెచ్చినందున ఆ అంశం ఒప్పందంలో చేర్చబడిందిగాని ఆ వివాదం గణింప దగినది కాదని విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ తెలియజేశారు.

యథాపూర్వ స్థితి సాధించబడితేనే భారత ప్రభుత్వం చర్చలకు ఒప్పుకుంటుందన్న విధానం మీదనే ఆధారపడి ఒప్పందం తయారయినదనీ ఈ విధానాన్ని యావత్తుదేశమూ ఆమోదించే ఉందనీ ప్రధాని శ్రీ శాస్త్రి వివరించారు. ఒకవిధంగా కంజరకోట వ్యవహారం ప్రతిష్ఠా సమస్య అయింది. కంజరకోటనుండి పాక్ దళాలువైదొలుగు తాయా లేదాఅనితనను కలిసిన ప్రతిపక్ష నాయకులుకూడా ప్రశ్నించినట్లు ప్రధాని తెలిపారు. దురాక్రమణ నుండి వైదొలగినిదే- కంజరకోటతో సహా- పాకిస్తాన్‌తో చర్చలకంగీకరించబోనని వారికి తాని చ్చిన వాగ్దానాన్ని తాను పాటించానని శ్రీ శాస్త్రి అన్నారు.

ప్రస్తుతం ఉభయ దేశాల సేనలు కచ్ ప్రాంతమునుండి వైదొలిగాయి. భారత పోలీసులు మొత్తం ప్రాంత మంతటా గస్తీ తిరుగుతున్నారు. ఈ పరిస్థితిని ఆమోదించడం సహేతుకమేనని ప్రభుత్వంభావించినట్లు ప్రధాని శ్రీ శాస్త్రి వివరించారు.

ఈ సమావేశమందు జరిగినచర్చలో శ్రీ యువులు డా॥ రాంసుభాగ్‌సింగ్, జి. యన్. ఓజా, సురేశ్ దేశాయి, రవీంద్రవర్మ, ఎ. పి. శర్మ, హేంరాజ్, సి. డి. పాండే, జి. యస్. ఫాటక్, పార్టీ కార్యదర్శులు కె. సి. పంత్, శ్రీ రామరెడ్డి.

### వీట్నాం శాంతి సంఘం

నేడు పార్టీ కార్యవర్గ సమావేశంలో కామన్వెల్త్ ప్రధానుల సభ వారు ఏర్పాటు చేసిన వీట్నాం శాంతి సంఘాన్ని గురించి ప్రస్తావించి ప్రధాని శ్రీ శాస్త్రి ప్రస్తుతం అది పని చేయలేకున్నప్పటికీ ఏదో ఒక పరిష్కారానికయి కృషి చేస్తున్నదన్నారు. కామన్వెల్త్ ప్రధానుల సభలో (1) వీట్నాంలో బాంబింగ్ ఆగిపోవాలనీ (2) తరువాత వీట్‌కాంగ్ వర్గం వెనుకగల జాతీయ విముక్తి ఫ్రంట్ వారు కూడా పాల్గొంటూ యుద్ధ విరమణ చర్చలు జరుగాలనీ (3) యుద్ధ విరమణ పిమ్మట జెనీవా తరహా రాజకీయ స్థాయిసమావేశం ఏర్పాటు కావాలనీ (4) ఉత్తర దక్షిణ వీట్నాముల నుండి అన్ని విదేశీ సేనలూ ఉపసంహరింపబడాలనీ ఆ పిమ్మట తాము కోరుకొనే ప్రభుత్వాన్ని వీట్నాం ప్రజలు వెల్లడించగల అవకాశం ఉంటుందనీ నిర్ధారించబడినట్లు సర్దార్ స్వర్ణసింగ్ చెప్పారు. సభ్యులు ఈ ప్రతిపాదనలకు అంగీకరిస్తూ ఇండో-చైనాలో చైనా పెడుతున్న క్షోభ పట్ల అందోళన వ్యక్తంచేసి చైనా దళాలు కూడా ఉపసంహరింపబడాలని సూచన చేశారని తెలుస్తున్నది.

వీట్నాంలో తక్షణ యుద్ధవిరమణ జరిగి అనంతరం వీట్నాం తటస్థీకరింపబడాలని బిటిష్ విదేశాంగ మంత్రి మైకేల్ స్టీవర్టు కావించిన సూచనకు భారత ప్రభుత్వము సాధారణాంగీకారము కలిగిఉన్నట్లు ప్రధాని శ్రీ శాస్త్రి ఈ సమావేశంలో తెలియజెప్పారట.

### నాసర్‌తో చర్చలు

కెనడావెళ్ళి, మళ్ళీ లండన్ నుండి వస్తూ తాను యు.ఏ.ఆర్. అధ్యక్షుడు నాసర్‌తో కావించిన చర్చలు బహుముఖమైనవని కూడా ప్రధాని నేడు వివరించారు. ఇండో-పాకిస్తాన్ సంబంధాలు బాగుపడాలనీ తద్వారా ఇండియా బలపడి అంతర్జాతీయ స్థాయిలో గణనీయపాత్ర వహించాలనీ నాసర్ కోరినట్లాయన చెప్పారు. కచ్ పరిస్థితి ఆయనకు శ్రీ శాస్త్రి తెలుపగా తన సహాయమే కోరేట్లయితే విలువ్నంతగా తప్పక సాయపడతానని నాసర్ అన్నాడట.

చౌఎన్‌లైతో మీరు చర్చిస్తారా అని నాసర్ ప్రశ్నించగా చౌఎన్‌లై తన మాటకు తిరుగు ఆలోచన లేదన్నట్లు ప్రవర్తిస్తున్నప్పుడు కలిసి లాభంలేదని తాను జవాబిచ్చానని శ్రీ శాస్త్రి తెలియజరిచారు. ఆఫ్రో ఏషియా శిఖరాగ్ర సమావేశానికి రష్యాను ఆహ్వానించే విషయమై నాసర్ అంగీకరించాడట కూడా.

### కెనడా పర్యటన

ప్రధాని శ్రీ శాస్త్రి తన కెనడా పర్యటనను ప్రస్తావించి కెనడాలో భారతదేశం పట్ల అపార సుహృద్భావము వెల్లడించబడినట్లు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గసమావేశంలో తెలియజేశారు. కెనడాలోను ఇతర దేశాల నాయకులతోను వియట్నాంసమస్య సమితి శాంతి సేన విషయం, ప్రపంచ శాంతిసమస్యలు చర్చించానని ఇదమిత్థమైన సూచనలు తెలియక పోయినా మన బాల్లో ప్రపంచపు కెనడా భారీ ఎత్తున సాయపడదలుస్తున్నదని తెలియజరిచారు.

రొడీషియా విషయంలో బిటన్ ఇప్పుడు చూపుతున్న వైఖరి గత కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో చూపిన వైఖరికన్న అభివృద్ధి ప్రతిపాదకమేనని శ్రీ శాస్త్రి వివరించారు.

ప్రస్తుతం పనిచేయకుండాఉన్న పార్టీ రిసెర్చి విభాగం పునరుద్ధరించబడాలని పార్టీ కార్యవర్గం అభిప్రాయం వ్యక్తపరిచింది. వివరాలు తర్వాత తయారు చేయబడగలవు.

శ్రీ ఎస్. ఆర్. రానే, శ్రీ జగజీవన్‌రాంలు మహారాష్ట్ర, బీహార్, తూర్పు యు.పి.ల్లో ఆహార క్లిష్టతను గురించిన ప్రస్తావన తెచ్చారు గాని ఈ విషయం తర్వాతసమావేశంలో చర్చించడానికి వాయిదా వేయబడింది.

---

## కేరళ రాజభవన్‌లో ఫిర్యాదుల పెట్టె

తిరువనంతపురం, జులై 12

ఇచ్చట రాజభవనంవద్ద ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెయందు వేయబడ్డ దరఖాస్తులలో చాలాభాగము ఉద్యోగముల నభ్యర్థిస్తూ వ్రాయబడినవని తెలుస్తున్నది.

మేనెల 1వ తేదీన ఈ పెట్టెను ఏర్పాటుచేసినప్పటి నుండి ఇంతవరకు దీనిలో వేయబడ్డ 870 దరఖాస్తులలో 71 దరఖాస్తులు ఉద్యోగ నిమిత్తమైనవని రాజభవన్ అధికారి ఒకరు వెల్లడిచేశారు. తక్కినవి కళాశాలలలో ప్రవేశములకొరకు, బిరీలకొరకు ఉద్యోగస్తులలో అవినీతి విషయమై నించారోపణలు భూముల మంజూరు విషయములు, విద్యార్థి వేతనములు, వయస్సు మీరిన అనాథలకు పింఛనులు, ఇతర ఆర్థిక సహాయముల కొరకని ఆయన విపులీకరించారు.

---

## ప్రధాని యుగోస్లావియా పర్యటన

### వెంట సర్దార్ స్వర్ణసింగ్ కూడా

న్యూఢిల్లీ, జులై 12

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ బ్రోజ్ టిటో ఆహ్వానంపై భారతప్రధాని శ్రీ లాల్‌బహద్దుర్ శాస్త్రి ఈ నెల 28 నుండి 31 వరకు యుగోస్లావియాలో పర్యటిస్తారు.

ప్రధాని వెంట అయన సతీమణి శ్రీమతి లలితాశాస్త్రి విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్, ప్రధాని కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా, విదేశాంగ కార్యదర్శి శ్రీ టి. సి. ఎస్. ఝా, ప్రధాని సంయుక్త కార్యదర్శి శ్రీ సి. పి. శ్రీవాత్సవ వెళ్తారని నేడిక్కడ ప్రకటించబడింది.

హైదరాబాద్ జూలాజికల్ పార్కులో రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈనెల 10వ తేదీన ఆశోక వృక్షం మొక్కను నాటారు.

## పొదుపుపద్ధతిలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పరిశీలన

న్యూఢిల్లీ, జులై 12

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పంపిణీ విషయాలలో సాధ్యమయినంత ఎక్కువ పొదుపునకు తీసుకోవలసిన చర్యల గురించి ఆలోచించటానికి దక్షిణ ప్రాంతీయ విద్యుచ్ఛక్తి మండలి ప్రత్యేక సమావేశ మొకటి, ఈనెలాఖరులో బెంగుళూరులో జర్గుతుంది. విద్యుచ్ఛక్తి ఇరిగేషన్ శాఖల కేంద్ర మంత్రి డా॥ కె.ఎల్. రావు దీన్ని యేర్పాటు చేస్తున్నారు.

దక్షిణప్రాంతపు నాలుగు రాష్ట్రాల విద్యుచ్ఛక్తిలోర్డు అధ్యక్షులూ ఈ ప్రాంతీయ మండలిలో సభ్యులు.

దక్షిణరాష్ట్రాల విద్యుచ్ఛక్తిశాఖల మంత్రులను గూడా డా॥ రావు సమావేశానికి ఆహ్వానించారు.

ఇదే ఉద్దేశంతో ఈనెలాఖరున ఢిల్లీలో ఉత్తర ప్రాంతీయ విద్యుచ్ఛక్తి మండలి ప్రత్యేక సమావేశం కూడా ఏర్పాటు చేయాలని డా॥ రావు ఆలోచిస్తున్నారు.

---

## కచ్ ఒప్పందం చెల్లనేరదన్న తొలి రిట్

### బొంబాయి హైకోర్టులో తొలి సవాలు

బొంబాయి, జులై 12

కచ్ యుద్ధవిరమణ ఒప్పందం చెల్లనేరదని ఛాలెంజిచేస్తూ నగర న్యాయవాది శ్రీ ఉపేంద్ర డి. భట్ పెట్టుకొన్న ఒక రిట్ దరఖాస్తును బొంబాయి హైకోర్టులో ఈవేళ జస్టిస్ కంటావాలా తోసివేసివుచ్చారు.

విదేశీ దురాక్రమణనుండి దేశాన్ని రక్షించవలసిన బాధ్యత భారత ప్రభుత్వం మీద ఉందనీ, జులై 1 న యుద్ధ విరమణ ఒప్పందం కుదుర్చుకోడం ద్వారా కచ్ బాడవలో పాకిస్తాన్ కావించిన దురాక్రమణను ఎదుర్కొని దేశాన్ని రక్షించే బాధ్యతనుండి భారత ప్రభుత్వం వైదొలిగిందనీ, పైగా ఈ ఒప్పందం ద్వారా పాకిస్తాన్‌కు కొంత భారత భూభాగంలో గస్తీ నిర్వహించే హక్కు లభించిందనీ పిటిషనర్ పేర్కొన్నారు. ఈ గస్తీ ఏర్పాటును భారత ప్రధాని జులై 1 నాటి రాత్రి కావించిన రేడియో ప్రసంగంలో అంగీకరించారు. తద్వారా దేశ సరిహద్దుల సమగ్రత, సార్వభౌమాధికారాన్ని, గౌరవ ప్రతిష్ఠను భంగపరిచినట్లయినదనీ పార్లమెంటుకు ఇచ్చిన వాగ్దానాలు ఉల్లంఘించినట్లయిందనీ పిటిషనర్ వాదించారు.

పిటిషనర్ స్వయంగా కోర్టుముందు వాదించారు.

## కాశ్మీర్ అరెస్టులు: పాక్ అభూతకల్పన

### కాశ్మీర్ అధికారి ఖండన

శ్రీనగర్, జులై 12

గత శుక్రవారము కాశ్మీరులో 300మంది అరెస్టుచేయబడ్డారని పాకిస్తాన్ రేడియో వెల్లడి చేసిన వార్త ఆధారరహితమైని అబద్ధాలఅల్లికఅని జమ్ము కాశ్మీరు ప్రభుత్వాధికారి ఒకరు ఈరోజు వివరించారు.

ఆరోజు కాశ్మీరు లోయలో అనేక ప్రదేశములలో జనులు గుంపులు గుంపులుగా ప్రదర్శనలు చేశారని పాకిస్తాన్ రెడియోచేసిన ఆరోపణగూడా శుద్ధఅబద్ధమని అయన వక్కాణించారు.

సమావేశములుచేయరాదని ప్రదర్శనలు జరుపరాదని ప్రస్తుతం అమలులో ఉన్న చట్టమును ధిక్కరించిన 5మంది వలంటీర్లుఅరెస్టుచేయబడ్డారని, ఈ వలంటీర్లు పవిత్రావశేష సంస్థ కార్యాచరణ సంఘమునకు చెందినవారని, వారు శాసనోల్లంఘన కార్యక్రమములో పాల్గొనినందున అరెస్టు చేయబడ్డారని ఆ ప్రభుత్వాధికారి విశదీకరించారు.

---

## దక్షిణ వియత్‌నామ్‌కు మరో వెయ్యిమంది అమెరికన్ సైనికుల చేరిక

సాయ్‌గాన్ బే (దక్షిణవియత్‌నామ్), జులై 12

నేడు ఇక్కడికి వెయిమంది అమెరికన్ పదాతిదళ పోరాట సైనికులు రావడంతో అమెరికా సైనిక బలము దక్షిణ వియత్ నామ్‌లో 60 వేలకు పైగా అయింది. అమెరికా తన సైన్యాన్ని దక్షిణ వియత్‌నామ్‌లో పెంచుతున్నది.

గతవారం ఇక్కడికి 8 వేల నౌకాదళ సైనికులు వచ్చారు. యు. ఎస్. ప్రభుత్వం 120వేలకు తమ సైన్యాన్ని ఇక్కడికి చేర్చాలని తలుస్తున్నటు లున్నది.

ఉత్తర వియత్‌నామ్‌పై అమెరికా విమానాలు బాంబు చేయడములోనాల్గు విమానాలు తప్పుభూభాగంపైకి వచ్చినవని చైనా యునైటెడ్ స్టేట్సుకు హెచ్చరికచేసింది. తమ సైన్యాలు ఎదురుదెబ్బతీయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపింది.

## నిరజాతులకు నిర్బంధ ఉద్యోగాలు

పశ్చిమజెర్మెన్, జులై 12

సంవత్సరాలు నిండని ప్రతి స్త్రీ విధిగా పుణ్యోగం చెయ్యాలనే సూత్రాన్ని పశ్చిమజర్మనీ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ డాక్టర్ హెయింజ్ ప్రతిపాదన చేశారు. . . ఈ ప్రతిపాదన చాలామందికిఆశ్చర్యాన్ని కలిగించింది.

ఆడవారు 20లేక 30 సంవత్సరాల వయస్సు కలిగివున్నప్పటికీ 40సంవత్సరాల వయస్సులోనుంచి పటిష్ఠతను సంపాదించి ఉంటారని, ఇది 60 సంవత్సరాలవరకు కొనసాగుతుందని ఆయన చెప్పారు. మనస్తత్వం దృష్ట్యా ఆలోచించినా, ఆడవారు 40 సంవత్సరాలనాటికే బాధ్యతలను బాగుగా గుర్తించి, వాటి నిర్వహణకు ఉపక్రమిస్తారు.

(యు. పి. ఎస్.)

---

## మద్రాసు ప్రమాణంలో తాత్కాలిక సహాయం

### ఐక్యాందోళన సాగించాలని ప్రభుత్వ పరిశ్రమల కార్మికుల సదస్సు తీర్మానం

హైదరాబాద్, జులై 12

ప్రభుత్వరంగంలోని పరిశ్రమల కార్మికులకు తాత్కాలిక సహాయాన్ని వ్వాలని కోరుతూ నిన్న ఇచ్చట జరిగిన కార్మిక సదస్సు తీర్మానించింది.

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వరంగ పరిశ్రమల కార్మిక సంఘాల, ప్రతినిధులు సుమారు వందమంది ఈ సదస్సులో పాల్గొన్నారు.

తాత్కాలిక సహాయాన్ని స్థాపించటానికి ఐక్యాందోళన సాగించటానికి వీలుగా ఆరు సూత్రాల ప్రణాళికను ఈ సదస్సు రూపొందించింది.

తాత్కాలిక సహాయం మద్రాసు రాష్ట్రంలో ఇస్తున్న ప్రమాణంలో ఉండాలనీ, దాన్ని 1964, అక్టోబరు ఒకటవ తేదీనుండి చెల్లించాలని ఈ సదస్సు కోరింది. 1964లో నాన్‌గజిటెడ్ ఉద్యోగులకు పెంచిన ప్రమాణములో అధిక ధరల అలవెన్సును పెంచాలనీ, దానిని వారికివ్వ ప్రారంభించిన తేదీనుండే కార్మికులకూ ఇవ్వాలనీ ఈ సదస్సు సూచించింది.

ఈసదస్సుకు మద్దుమొహియొద్దీన్ అధ్యక్షత వహించారు. నాన్‌గజెటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, 4వ తరగతి ఉద్యోగుల కార్యాచరణ కమిటీ సమావేశకర్త శ్రీ డి. రాజన్న ఆంధ్రప్రదేశ్ నాన్‌గజెటెడ్ ఉద్యోగుల రాష్ట్రసంఘ కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ సదస్సులో సందేశాలనిచ్చారు.

బొగ్గుగని కార్మికుల నాయకుడు శ్రీ విఠల్ రావు మరణానికి సంతాపం తెలుపుతూ ఒక తీర్మానం ఆమోదించబడింది.

## అస్సాంలో బ్రహ్మపుత్రా నది వరదలు

### వరద నీటి వల్ల జోర్హాట్‌కు ఎక్కువ నష్టం

షిల్లాంగు, జులై 12

బ్రహ్మపుత్రానది వరద నీటినినింపుకొని పల్లపు ప్రాంతాల జలమయము చేస్తున్నది. ఈ నది నీటి మట్టము క్రమంగా పెరుగుతూ ఉన్నది.

వరద ప్రాంతాలలో చిక్కిన ప్రజలను బయటికితీసి సురక్షిత ప్రాంతాలకు చేరవేయడానికి సైనిక బోట్లు వాడబడుతున్నాయి. ఈ నది ఎడమ ఒడ్డునకల శివసాగర్ జిల్లాలోని జోర్హాట్ సబ్ డివిజన్‌కు వరద దెబ్బ ఎక్కువగా తగిలింది. ప్రభుత్వం పలు చోట్ల రిలీఫ్ క్యాంపుల ఏర్పాటు చేసింది. సివిల్ అధికారులు మరియు సైన్యం వరద బాధితులకు తోడ్పడుతున్నది. అస్సాంలోని వరదల పరిస్థితిని పరిశీలించడానికి కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ కె. ఎల్. రావు ఇక్కడికి వచ్చారు. బ్రహ్మపుత్ర లోయలోను ఇచ్చటి పర్వత ప్రాంతాల మీదను గత వారం దినాలుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.

---

## పెకింగ్‌కు ఉగాండా ప్రధాని రాక

పెకింగు, జులై 12

చైనీస్ నాయకులతో సంప్రదించడానికై ఉగాండా ప్రధాని డాక్టర్ మిల్టన్ ఒబోటే నేడిక్కడికి వచ్చారు.

చైనా ప్రధాని చౌఎన్‌లై వీరికి విమానాశ్రయములో స్వాగతము చెప్పారు. సాంప్రదాయకమైన ప్రసంగాలు లేకుండా విరి స్వాగతం ముగిసింది.

---

## కేరళకు తెప్పించబడిన అమెరికన్ బియ్యం

### గవర్నరు పరిశీలనకు ఒకసంచి రవాణా

అలెప్పీ, జులై 12

కేరళలోని అలెప్పీలోను ఇతర ప్రదేశాలలోనూ కార్డులున్న వారికి రేషన్ దుకాణాలలో ఇస్తున్న అమెరికన్ బియ్యం సంచిఒకటి ఈ వేళ బస్సులో కేరళ గవర్నర్‌కు చేర్చ ఈ బియ్యాన్ని గురించి ఫిర్యాదులు వస్తున్నందున కేరళ గవర్నర్ స్వయముగా బియ్యాన్ని పరిశీలించాలనీ భాగా ఈ సంచి అయన వద్దకు చేర్చబడిందని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ బియ్యం మూలానే కేరళలో కలరా మున్నగు వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రజలలో అనుమానము ఏర్పడింది-

కేరళకు దిగుమతి చేయబడిన 80 వేల టన్నుల అమెరికన్ బియ్యములో మూడోవంతు భాగం అలెప్పీ జిల్లాలో సంపిణీకే కేటాయించబడింది.

---

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి అనారోగ్యం

బొంబాయి, జులై 12

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నేటి ఉదయం అకస్మాత్తుగా అనారోగ్యానికి గురిఅయ్యారు. డాక్టర్లు పరిశీలించి రెండు దినాలు పూర్తిగా విశ్రాంతి గైకొనాలని చెప్పారు. ఆందోళనకు అవసరమేమీ లేదని మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

రెండు దినాలు శ్రీ నాయక్ కార్యక్రమాలన్నీ రద్దయ్యాయి. నేడు ప్రారంభమైన మహారాష్ట్ర శాసనసభ సమావేశాలకు కూడా ఆయన హాజరుకారు.

శ్రీ నాయక్ ఇక్కడే తమ గృహంలో విశ్రాంతితీసుకుంటారు.

## ఢిల్లీలోని అరబ్ లీగ్ కార్యాలయం

కైరో, జులై 12

న్యూఢిల్లీలోని అరబ్ లీగ్ కార్యాలయానికి దౌత్య ప్రతిపత్తి ఇవ్వడానికి భారత ప్రభుత్వము అంగీకరించింది. ఈసందర్భంగా నేడు ఇక్కడ ఒప్పందం పై సంతకాలు జరిగాయి.

---

## తూర్పుపాకిస్తాన్ లోని ఆరు జిల్లాలకు వరదలు

డక్కా, జులై 12

తూర్పుపాకిస్తాన్‌లోని వివిధ నదులు ఉప్పొంగి వరదలు రావడంవల్ల ఆరు జిల్లాలలోని పదిలక్షల మందికి కష్టనష్టాలు సంభవించాయి. నల్లుగు వరద నీటికి గురై చనిపోగా మరో నల్గురు చిట్‌కాంగ్ జిల్లాలో కొండచర్యలు కూలిపడటం వల్ల మరణించారు.

ఈవరదలవల్ల నష్టపడిన జిల్లాలు చిట్టకాంగ్ నవఖాళీ, కోమిరా, సిల్హెట్, రాజ్‌షాహి, చారిపాల్.

---

## డా. డి.ఎస్. రాజు పర్యటన

హైదరాబాద్, జులై 12

రక్షణశాఖ ఉపమంత్రి డా॥ డి.ఎస్. రాజు ఈనెల 19 వ తేదీ నుండి 31 వ తేదీవరకు ఆంధ్రదేశంలో పర్యటిస్తారు డా॥ రాజు 19 వ తేదీ సోమవారము నాడు సాయంత్రం 3 గంటలకు విమానములో న్యూఢిల్లీనుంచి హైదరాబాద్ వస్తారు. 21వ తేదీ బుధవారం మధ్యాహ్నము 11-45గంటలకు విమానంలో విజయవాడ వెళ్ళుతారు. విజయవాడ, విజ్జేశ్వరం, రాజమండ్రిలో పర్యటించి మంత్రి 31 వ తేదీరాత్రి 8-50 గంటలకు టి.టి. ఎక్సుప్రెస్‌లో విజయవాడ నుంచి బయలుదేరి వెళ్లుతారు.

---

## సర్వోదయ సాహిత్య విక్రయం కేంద్రాల స్థాపన

### హైదరాబాదు, సికిందరాబాదు రైలు స్టేషన్లలో

హైదరాబాదు, జులై 12

హైదరాబాదు, సికిందరాబాదు రైలు స్టేషన్లలో సర్వోదయ విచార ప్రచార ట్రస్టు హైదరాబాదువారి ఆధ్వర్యాన సర్వోదయ సాహిత్యము విక్రయ కేంద్రాలు స్థాపించుటకు ఏర్పాట్లు జరుగుతూవున్నాయి. అందుకు అవసరమైన అనుమతి రైల్వే శాఖనుండి లభించింది. రైలుస్టేషన్లలో అదుకుపోటుకూడా కేటాయించబడింది. త్వరలోనే విక్రయకేంద్రాలు ప్రారంభం కానున్నాయి. ఇవిగాక విజయవాడ, విశాఖపట్టణం, కర్నూలు గుంతకల్లు రైల్వే స్టేషన్లలో కూడా సర్వోదయ విక్రయకేంద్రాలను స్థాపించేందుకు శ్రీ విరిధిచంద్ చౌధరి ప్రయత్నిస్తున్నారు.

---

## 20 లీటర్ల కాపుసారా పట్టుబడి

హైదరాబాదు, జులై 12

జులైతేదీ రాత్రి అతివేగముగా వెళ్ళుతున్న మోటారుసైకిల్లును సబ్ ఇన్‌స్పెక్టరు బి.పి. రాజు వెన్నాడి ఆ సైకిల్లును ఆతనివెనుక సీటుపై ప్రయాణిస్తున్న మరో వ్యక్తిని పట్టుకున్నారు. వీరి ఇరువురి లీటర్ల కాపుసారాను తీసుకొనివెళ్ళుతూ ఉండిరి. వీరిపేర్లు భారత్‌సింగ్, లక్ష్మణ్‌సింగ్.

## పోప్ 'సామ్రాజ్య'ంలో దొంగ సిగరెట్లు

రోం, జులై 12

రోం మహానగర మధ్యభాగములోగల క్రైస్తవ మతాధిపతి పోప్ "సామ్రాజ్యం"లోని ఒక మందిరంనుండి పోప్ రక్షక దళంవారు 106 కిలోల దొంగ సిగరెట్లు పట్టుకున్నారు. ఒక కాపలాదారు వీటిని రహస్యముగా చేరవేసి బ్లాక్ మార్కెటులో అమ్ముకున్నట్లు ఆరోపించబడింది. ఇటాలియన్ పోలీసులు పోప్ సామ్రాజ్యములో అడుగుపెట్టే వీలులేదు. కాబట్టి వారికిబదులు ఈ రక్షక దళము వారు నేరాన్ని పట్టుకున్నారు. ఇదిశాక మొత్తం టన్ను స్విట్జర్లండ్ సిగరెట్లు రోం పోలీసులు పట్టుకున్నారని తెలుస్తున్నది.

## ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘం

కార్యనిర్వహణసమితి సమావేశము

హైదరాబాద్, జులై 12

హైదరాబాదులోని గాంధీస్మారక నిధి కార్యాలయమున ఈమధ్య జరిగిన ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యనిర్వహణసమితి సమావేశమునకు సభ్యులతోపాటు ప్రత్యేకాహ్వానముపై శ్రీయుతులు కె. రామారావు. యం. వి. రంగారావు, యన్. చెన్నారెడ్డి యం. భోజరెడ్డిగారలు హాజరయిరి.

కీ. శే. ఆలపాటి వెంకట్రామయ్య, దావిపర్తి పిచ్చిహరి, కొండలపాటి శివరామకృష్ణ, ఉప్పుటూరి వెంకటపున్నయ్య, హర్కారే శ్రీనివాసరావుగార్ల మరణమునకు విచారమును ప్రకటించివారి ఆత్మశాంతికి ప్రార్థన గావించిన పిమ్మట 6-6-65 వ తేదీ విజయవాడలోని శ్రీ సర్వోత్తమ భవనమున జరిగిన అవసర సమావేశములో చేయబడిన నిర్ణయములను ధృవపరచిరి.

గ్రంథాలయ సర్వస్వమునకురాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రు 2000 విరాళమునకు కృతజ్ఞతను తెలిపిరి.

సంఘం అప్పుతీర్చుటకు విరాళములను సేకరించుటకు. యావజ్జీవ సభ్యులను విరివిగ చేర్చుటకు, సంఘ ప్రచురణలను హెచ్చుగా విడుదల చేయుటకు తోడ్పడవలసినదిగా సంఘపాలక వర్గ సభ్యులను నగర, జిల్లాశాఖల కార్యనిర్వాహకులనుకోరిరి.

## బొకారో యంత్రాగారానికి రష్యా యంత్రాలు

లెనిన్‌గ్రాడ్, జులై 12

బొకారోలో నిర్మింపబడుతున్న ప్రపంచపుఅత్యంత పెద్దఎగ్లోమరేషన్ ఫ్యాక్టరీ రిఫ్రాక్టరీ పదార్థాల వర్క్‌షాపులకు లెనిన్‌గ్రాడ్ ప్రణాళికలను పూర్తి చేస్తున్నారు. ఎగ్లోమరేషన్ ఫ్యాక్టరీ భారతదేశపు లోహ యంత్రాగారాలకు 60 లక్షల టన్నుల చిక్కగొట్టినముడిపదార్థాని సరఫరాచేస్తుంది రిఫ్రాక్టరీవర్క్‌షాపుబ్లాస్‌ఫర్నేస్‌లకు కావలసినఇటుకలను తయారుచేస్తుంది.

బొకారో యంత్రాగారానికి కావలసిన 80,000 టన్నుల బరువుంగల యంత్రాలను సోవియట్ యంత్రాగారాలే ఉత్పత్తి చేస్తున్నాయి.

## భారత్ నవయుగ్ సమాజ్ ఎన్నికలు

హైదరాబాద్, జులై 12

డబీర్పురాలోని భారత్ నవయుగ్ సమాజ్ సర్వసభ్య సమావేశము శ్రీ దామరిశెట్టి దాసయ్య అధ్యక్షతన జరిగి ఈ దిగువవారు యేకగ్రీవముగా యెన్నుకోబడినారు:-

అధ్యక్షుడు శ్రీ కాసుల శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షుడు శ్రీ బండారు ప్రహ్లాదరావు, కార్యదర్శి శ్రీ టంగుటూరి అంజయ్య, సంయుక్త కార్యదర్శి శ్రీ దోరబాల సోమవాధరావు, కోశాధిపతి శ్రీ కాసుల పద్మారావు, శ్రీ దడువై నారాయణరావు, (సాంస్కృతికశాఖ), శ్రీ కుంటల లక్ష్మణ్ (సాహిత్యశాఖ), శ్రీ శేవెల్ల జ్ఞానేశ్వరరావు (క్రీడాశాఖ). కార్యవర్గ సభ్యులు. శ్రీ దామరిశెట్టి దాసయ్య, శ్రీ ఓంకార్ ప్రసాద్, శ్రీ చిన్నం శంకరయ్య, శ్రీ వీరం సుదర్శన్ రావు, శ్రీ నింబగిరి సత్యనారాయణ.

## "త్రిబేణి"తొలి సముద్రయానం

లండన్, జులై 12

హుగ్లీనది సర్వేపనులకని ప్రత్యేకనమూనాలోనిర్మించిన నౌక "త్రిబేణి" జులై 2న స్కాట్లాండునుంచి కలకత్తాకు బయలుదేరినది. హెన్రీ రాబ్ లిమిటెడు సంస్థ నిర్మించిన అందమైన నౌకలలో ఒకటి త్రిబేణి. దయమండు హార్బర్ నుంచి పాన్ హెడ్సువరకూ హుగ్లీనది శాలువ సర్వేపనికి ఉపయోగిస్తారు ఈనౌకను. 10మంది ఉద్యోగులూ, 49మంది నిబృంది ప్రయాణం చేయవచ్చు. సర్వే పనులమీద ఒక్కొక్క సారి 14రోజుల వరకూ సముద్రంలో ఉండగలదు "త్రిబేణి".

చాంద్ర విశ్వావసు సం॥
ఆషాఢ శుద్ధ పూర్ణిమ రా 10-31
పూర్వాషాఢ రా 8-27
ఉ శేష 6-4 వరకు
పునః తెల 5-27 నుంచి
వ్యాస పూర్ణిమా
[శాలివాహనశకము: 22-4-1887]
13-7-1965 మంగళవారము


# గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

13 జులై 1965 మంగళవారం


## ఆంధ్ర ప్రదేశ్‌లో పంటల పరిస్థితి

—o—

ఈ సంవత్సరము ఆంధ్ర ప్రదేశ్‌లో పంటల పరిస్థితి ఆశాజనకముగా లేదు. గడచిన సంవత్సరము కూడ ఆహార ధాన్యాల ఉత్పత్తి మన రాష్ట్రములో సంతృప్తికరముగా నుండలేదు. తన ఆహార అవసరాలను- పూర్తిగా తీర్చుకొనుటయే గాక ఇతర రాష్ట్రాలకు గూడ ఆహార ధాన్యాలను సరఫరా చేయగలిగిన ఆంధ్ర ప్రదేశులో పంటలు సరిగా పండకపోవుట సమస్త దేశానికి ఆందోళనకరమైన పరిస్థితి. ధాన్యాగారమని ప్రసిద్ధి గాంచిన మన రాష్ట్రము తన ప్రాంతములో నివసించు ప్రజలకు కావలసిన తిండిగింజలను ఉత్పత్తి చేసికొనలేకపోవుట చాల నిరుత్సాహకరమైన విషయము. మొన్న ప్రతికా విలేఖరులతో మాట్లాడుచు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి యీ విషయమై తమ ఆందోళనను వెల్లడి చేసియున్నారు.

మృగశిర కార్తి ప్రవేశించి ఇప్పటికి అయిదు వారాలు గడచిపోయినవి. మృగశిర ఆర్ద్రలలో వర్షాలు కురియలేదు; పునర్వసు సగము గడచిపోయినది; మొన్న సాయంకాలము మాత్రము మంచివర్షము కురిసినది. బహుశా యీ సంవత్సరం పడిన వానలలో యిదియే చెప్పదగిన వాన. కాని యీ వాన గూడ జిల్లాలలో పడినదో లేదో తెలియదు. నిజానికి రోహిణి నుండియే రైతులు వానల కొరకు యెదురు చూచుచుందురు. రోహిణిలో వాన పంటలకు అత్యంత ఉపయోగకరమైనది. కాని యీసంవత్సరము రోహిణిలోనే కాదు మృగశిర, ఆర్ద్రలలో కూడ వానలు పడనందువలన రైతులు మిక్కిలి సంకటపడుచున్నారు. వానలు వచ్చుటలో ఇంత ఆలస్యము జరిగినందు వలన, యీ సంవత్సరము తగినంతగా పంటలు పండగలవను ఆశలు అంతరించినవి.

జిల్లాల నుండి మాకు చేరుచున్న వార్తల వలన యిప్పటి వరకు యెక్కడ గూడ సంతృప్తి పడలేదని తెలియుచున్నది. నదీ జలాలులభించు డెల్టాప్రాంతాలలోనే యింతవరకు వరి నాటు వేయలేదని చెప్పినచో తెలంగాణ జిల్లాల పరిస్థితిని సులభముగా ఊహించుకొన వచ్చును. తెలంగాణ జిల్లాలలో నదీ జలాధారాలు గలిగిన ప్రాంతాలు యించుమించుగా లేవనియే చెప్పవలెను. శ్రీకాకుళం, విశాఖపట్టణము ప్రాంతాలలో పంటలు పూర్తిగా చెడిపోయినవని తెలియుచున్నది. రాయలసీమనుండి కూడ పంటల పరిస్థితి తృప్తికరముగా లేదను వార్తలు వచ్చుచున్నవి.

ప్రస్తుతము పునాస పంటలు పూర్తిగా విఫలమై పోయినవని చెప్పవచ్చును; ఇక మిగిలినది వరిపంట. వరిపంటకు కావలసిన వర్షాలు యిప్పటివరకు కురియలేదు. కొన్ని ప్రాంతాలలో బావులకింద వేసిన నారుగూడ యెండిపోవుచున్నట్లు వార్తలు తెలియజేయుచున్నవి. నాలుగైదుదినాలలో పునర్వసుగడచిపోయి, పుష్యమి ప్రవేశించగలదు. పుష్యమి, ఆశ్లేష కార్తులలో వానలు పడినప్పటికిని, పంటలు తృప్తికరముగా పండవను సత్యము అందరికి తెలిసియే యున్నది.

మొత్తముమీద యీ సంవత్సరము గూడ మన రాష్ట్రానికి చాల క్లిష్టమైన సంవత్సరమని చెప్పవచ్చును. గడచిన సంవత్సరము పట్టణాలలో ఆహారపు కొరత ప్రజలను బాధించినది. ఈ సంవత్సరము యీ కొరత గ్రామప్రాంతాలకు గూడ వ్యాపించునేమో తెలియదు. ప్రభుత్వము పరిస్థితిని గమనించి రైతులకు కావలసిన సహాయము చేయుటకును ఆహార పరిస్థితి వలన ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించుటకు కావలసినయే ర్పాటులను సకాలములో సక్రమముగా సమర్థవంతముగా చేసికొనవలసి యుండును.

## సర్వోదయ ఆశ్రమ నిర్మాణం

వరంగల్, జులై 12

ఏటూరు నాగారం (తాలూకాములుగు, జిల్లా వరంగల్)లో పంచాయతీ సమితి కార్యాలయమునకు ప్రక్కన. ట్రంకురోడ్డు నానుకుని కొన్ని కుటీరముల నిర్మాణము చేసి అందులో బాలబాలికలకు భోజన వసతులు కల్పించి స్థానిక జిల్లా పరిషత్ మాధ్యమిక పాఠశాలకు 9వ తరగతి వరకు పంపుచూ తతిమ్మా సమయములో ఆశ్రమ నియమముల కనుగుణమగు శిక్షణలో ఆశ్రమ కార్యకర్తల రక్షణలో ఉండు ఏర్పాటుతో నెలకొలుపబడింది. ప్రస్తుతము ఈ ఆశ్రమములో 17 గురు బాలబాలికలకు, 4గురు కార్యకర్తలకు పోషణ జరుపబడు చున్నది. ఈ ఆశ్రమమందు నిర్మాణ కార్యకర్తల పిల్లలకు ఉచితమగను, ఇతర బాలబాలికలను జీవనవృత్తి పైనను చేర్చుకొను అవకాశమున్నది. ఆశ్రమములో నీటి సౌకర్యమును కమలాపురం వాస్తవ్యులు చిరంజీవి వీరమాచినేని జనని (8 సం॥) ఏర్పాటు చేసినారు, ఆశ్రమం నిర్మాణ, పోషణల నిమిత్తము పలువురు దాతలు సహకరించినారు.

## అమెరికాలో విదేశీ విద్యార్థులు

ఇండియాకు రెండవ స్థానం

న్యూయార్కు, జులై 12

ప్రస్తుతం అమెరికాలో చదువుతున్న 82.045 మంది విదేశీ విద్యార్థులలో 2,813 మంది భారత విద్యార్థులు. అమెరికాలో చదివే ఇతర దేశాల విద్యార్థులలో ఇండియా విద్యార్థులది రెండవ స్థానం.

కెనడా విద్యార్థులు-9253 మంది. ప్రథమ స్థానం ఆక్రమిస్తున్నారు. ఇంకా ఇరాన్, చైనా రిపబ్లిక్ (జాతీయ చైనా) జపాన్, హాంగ్ కాంగ్, ఫిలిప్పీన్స్, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన చైనా విద్యార్థులు బ్రిటన్ దేశాల వారు కూడా అధిక సంఖ్యలో అమెరికాలో చదువులు సాగిస్తున్నారు.

మరి 9,000 మంది విదేశీయులు అమెరికన్ కళాశాలలు, యూనివర్సిటీలలో చదువుతూ, బోధిస్తూ, పరిశోధనలు చేస్తూ ఉన్నారు. అనేక విద్యా వినిమయ కార్యక్రమాల కింద అమెరికాలో చదివే విదేశీ విద్యార్థులు 82,000 మంది. అంటే గత సంవత్సరం కంటే 10 శాతం అధికమన్న మాట. ఇంతకు ముందువలెనే దూరప్రాచ్య దేశాల నుంచి వచ్చినవారు హెచ్చు మంది - 29,400-ఉన్నారు. మొత్తం విదేశీ విద్యార్థులలో వీరు 30 శాతం ఉన్నారు. తరువాత లాటిన్ అమెరికా దేశాల నుంచి వచ్చినవారు 18.000 మంది. తరువాత వరుసగా మధ్య ప్రాచ్యం, 11,200, ఐరోపా10,100. ఉత్తర అమెరికా, 9.800, ఆఫ్రికా 2,800, ఓషియానియా, 1200 మంది ఉన్నారు.

# గుజరాత్ నూనె నిల్వలు

## మన విదేశీ మారక ద్రవ్య సమస్యను పరిష్కరించగలవని ప్రొ॥ కబీర్ ఆశాభావం

కలకత్తా, జులై 12

గుజరాత్‌లో పరిశోధించబడుతున్న నూనె నిల్వలు ప్రస్తుతం భావించబడుతున్నంత భారీ నూనె నిల్వలున్నవిగా తేలినట్లయితే ఈ గుజరాత్ నూనెవల్ల భారత దేశపు విదేశీ మారక ద్రవ్య సమస్యలు అనేకం తీరగలవని కేంద్ర పెట్రోలియం రసాయనాల శాఖమంత్రి ప్రొ॥ హుమాయన్ కబీర్ తెలిపారు.

ప్రపంచంలో కెల్ల అతి విస్తారమైన నూనె నిల్వలు గుజరాత్‌లో లభించవచ్చునని భావిస్తున్నారు. ఈ నూనె నిల్వలకై బావుల తవ్వకం డిసెంబరులో ప్రారంభమౌతుంది.

నిన్న ఇక్కడ అఖిల భారత నూనె పరిశ్రమల పని వారల యూనియన్ (తూర్పు విభాగం) సమావేశంలో ప్రధానాతిథిగా హాజరైన ప్రొ॥ కబీర్ పశ్చిమ విభాగంలో నూనె నిల్వలను గురించి ప్రధానికి తెలియజేశామన్నారు.

## ముగ్గురు భారతీయ బాలికలకు ఎడింబరో ప్రభువు అవార్డులు

లండన్, జులై 12

ఇంగ్లీషు మిడ్లాండ్స్, డర్బీలోని ముగ్గురు భారతీయ బాలికలకు ఎడింబరో ప్రభువు అవార్డుల పథకం కాలూకు పతకాలు లభించినవి. వీరి వయస్సు 15 సంవత్సరాలు.

డర్బీలో స్థిరపడిన విదేశీయుల పిల్లలలో మొత్తం నలుగురికి ఈ పతకాలు లభించినవి. ఈ భారతీయ బాలికల స్వస్థలం పంజాబ్. పేర్లు-బలిందర్ జిత్ కౌర్, దాల్ జిత్ కౌర్ .బల్ బిర్ కౌర్ పాఠశాలలో చదువుతరువాతరోజూఆరు నెలల శిక్షణపొంది మరో జమైకా బాలికతో కలిసి కంచు పతకాలను గెలుచుకున్నారు.

వివిధ రంగాలలో యువతీ యువకుల కృషినీ, పట్టుదలనూ, పౌరుషమూ ప్రోత్సహించడం ఎడింబరో ప్రభువు అవార్డు పథకం ఉద్దేశం. ఈ పోటీలలో పాల్గొనేవారు మూడు రకాల పతకాలను గెలుచుకొనవచ్చు. మొదట కాంస్య పతకం, ఆ తరువాత వెండి పతకం. చివరికి స్వర్ణ పతకం.

సాయంకాలం తరగతులలో కాంస్య పతకం శిక్షణ పొందినారు భారతీయ బాలికలు. శిక్షణలో నాలుగుభాగాలు. సాహసాలవంటి బయటచేసే పనులు మొదటిభాగం. ఇతరులకు సేవ చేయడము రెండవభాగం, ఆయా బాలికలకు ఆసక్తి ఉంచే అంశాలలో శిక్షణ మూడవభాగం. నాలుగవభాగంగృహాలంకరణ.

బయట చేసే పనుల పరీక్షలో బాలికలందరూ ఉత్తీర్ణులయినారు. వ్యక్తిగత ఆసక్తి పరీక్షలో స్టాంపుల సేకరణలో బల్ బిర్, దాల్ జిత్ నైపుణ్యం చూపించినారు. కుట్టుపనిలో నైపుణ్యము ప్రదర్శించినది బలిందర్ జిత్. ఇతరులకు సేవా శిక్షణలో బలిందర్ జిత్, దాల్ జిత్ ప్రథమ చికిత్సలో శిక్షణ పొందినారు. హోమ్ నర్సింగ్‌లో శిక్షణ పొందినది బల్ బిర్.

## ఎ.ఐ.సి.సి.సమావేశానికి మూడు అధికార తీర్మానాలు

న్యూఢిల్లీ, జులై 12

బెంగుళూరులో ఈ నెల 24, 25 తేదీలలో జరుగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశాలలో కచ్ ఒప్పందం, కొన్ని రాష్ట్రాలలో పార్టీలో విభేదాలవల్ల ఏర్పడిన పరిస్థితులకు సంబంధించిన సంస్థాగత సమస్యలు ప్రధానముగా చర్చకు రాగలవని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ సూచించారు.

సంస్థాగత సమస్యలను గురించి కాంగ్రెసు అధ్యక్షుడు ఒక అధికార తీర్మానము ప్రవేశపెడుతారు. వివిధరాష్ట్రాలలో సంస్థాగత ఎన్నికల కాయన కార్యక్రమాన్ని, పద్ధతిని, తేదీలనూ నిర్ధారిస్తారు. ఇది ఆధారముగా చర్చ జరుగుతుంది.

విదేశాంగ వ్యవహారాలను గురించిన అధికార తీర్మానము సందర్భంగా కచ్ ఒప్పందము చర్చకు గైకొనబడుతుంది. ఈ అధికార తీర్మానాన్ని ప్రధాని ప్రతిపాదించేదీ లేదా విదేశాంగ మంత్రి ప్రతిపాదించేది ఇంకా తేలలేదట.

ఆహార సమస్యను, నాల్గో పంచవర్ష ప్రణాళికను ప్రస్తావిస్తూ ఆర్థిక వ్యవహారాల తీర్మాన మొకటికూడా అధికార తీర్మానముగా ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రతిపాదించబడుతుంది.

## రష్యాసైనిక బడ్జెట్‌లో కోత అసాధ్యం

ప్రధాని కోసిగిన్ స్పష్టీకరణ

మాస్కో, జులై 12

ప్రస్తుత పరిస్థితులలో రష్యా ప్రభుత్వము తన సైనిక బడ్జెట్‌ను ఏమాత్రము తగ్గించుకోజాలదని రష్యా ప్రధాని అలెక్జీ కోసిగిన్ నిన్న స్పష్టపరిచాడు.

వోల్గాగ్రాడ్‌లో జరిగిన ఒక సమావేశములో ప్రసంగిస్తూ కోసిగిన్ నవీన అవసరాలకు అనువుగా రష్యా ప్రభుత్వము తన సేనలను సర్వసన్నద్ధముగా ఉంచుతుందని అన్నాడు.

## అజంపూర మాధ్యమిక పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు

ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల అజంపూర నెం. 2లో 10వ జులై ఉదయము విద్యార్థి సంఘపు ఎన్నికలు జరుపబడి యీ దిగువ సభ్యులు ఎన్నిక చేయబడినారు:

ఎక్స్ అఫీషియో ప్రెసిడెంట్ శ్రీ ఆర్. దేవరాజు (ప్రధానోపాధ్యాయులు) వైస్ ప్రెసిడెంట్స్:-భజరంగ్ సింగ్ (8వ తరగతి ఏ), బాలకర్ణయ్య (8వ తరగతి, బి) జనరల్ సెక్రెటరీ.- మీర్జా అబ్దుల్ ఖయ్యూం (7వ తరగతి డి) జాయింటు సెక్రెటరీ:- కుమారి. ఉదయభారతి (8వ తరగతి ఏ), అసిస్టెంటు సెక్రెటరీ:- ఏ. నరసింహా (8వ తరగతి) కుమారి వి. వి. యన్. మహాలక్ష్మి (6వ తరగతి).

## కమ్యూనిస్టు వర్గాలపై శ్రీ భూపేశ్ గుప్త రాజీనామా ప్రభావం

హైదరాబాద్, జులై 12

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గ సభ్యత్వానికి శ్రీ భూపేశ్ గుప్త ఇచ్చిన రాజీనామా ఇచటి మితవాద, అతివాద కమ్యూనిస్టువర్గాల వారికెవరికీ ఆశ్చర్యాన్నికలిగించలేదు. కమ్యూనిస్టు పార్టీలో వస్తున్న పరిణామాలను పరిశీలిస్తున్న వారికి కూడా ఈసంఘటన ఆశ్చర్యాన్ని కలుగచేయలేదు.

శ్రీ గుప్తా అంతర్జాతీయ రాజకీయాలలో అధికార నాయకత్వముతో ఏకాభిప్రాయం కలిగిఉన్నప్పటికీ జాతీయ విధానాలలో వారితో ఏకీభవించటము లేదనేది రహస్యమేమీ కాదంటున్నారు.

వీరు మితవాద నాయకత్వములో ఉంటూ కూడా ఉభయపక్షాల కమ్యూనిస్టులకు రాజీచేయడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

మితవాద పక్షంలో చేరిన తర్వాత శ్రీ గుప్తా వివిధరాష్ట్రాలలోని ఉభయ వర్గాలకు అక్కడఉన్న బలాబలాలను పరిశీలించారు.

వీరి రాజీనామాను కేంద్ర నాయకత్వంఉపసంహరించవలేయలేకపోయింది.

శ్రీ గుప్తా రాజీనామా ఆంధ్రప్రదేశ్‌లోని మధ్యేమార్గ వాదులకు కొంత సంతోషదాయకం కావచ్చుకాని మితవాదవర్గ పార్టీలోని వారిని మాత్రం చీల్చలేదనే చెప్పవచ్చునని అభిజ్ఞులు భావిస్తున్నారు.

## పాకిస్తాన్ కాందిశీకులకు అన్నదానం

ఆదిలాబాదు, జులై 12

వంద మంది పాకిస్తాన్ కాందిశీకులు రైలులో ఇచటికి వచ్చారు. స్థానిక దాతలిచ్చిన విరాళాలతో వీరందరికి రివిన్యూ, పోలీసు అధికారులు భోజనాలు ఏర్పాటు చేయడానికి సాయపడ్డారు.

తరువాత వీరిని సిరిపూరు కాగజ్ నగరు సమీపంలో నున్న ఈ సుకాముకు పంపారని స్థానిక ప్రజా సంబంధాల అధికారి తెలియ చేస్తున్నారు.

ఈ తీర్మానాన్ని కాంగ్రెసు కార్యవర్గము జులై 28న సమావేశమై నిర్ధారిస్తుంది.

ఈ అధికార తీర్మానాలలో ఉద్దేశించబడుతున్న కచ్ ఒప్పందము, నాల్గో ప్రణాళిక, ఆహార సమస్యల్ని ప్రధానముగా పేర్కొంటూ 249 అనధికార తీర్మానాలకు నోటీసులు ఇవ్వబడ్డాయి.

## క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ నిబంధనల సవరణకు అభ్యర్థన

అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ల సమావేశం తీర్మానం

హైదరాబాద్, జులై 12

నేడు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నిర్వహిస్తున్న పాత్రను చూచి ప్రజలు సంతృప్తిపడుతున్నారని, నేరస్తులెవరూ తప్పించుకో పోకూడదని వారు కోరుతున్నారని, రాష్ట్రన్యాయశాఖా మాత్యులు శ్రీ పి.వి. నరసింహారావు అన్నారు.

హైకోర్టు ఆవరణలో నిన్న జరిగిన రాష్ట్ర అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వార్షిక సమావేశములో ప్రసంగిస్తూ వీరి విషయాన్ని చెప్పారు.

న్యాయ స్థానాలు తమ విధులను చక్కగా నిర్వహించడానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు యథోచితంగా సాయపడుతున్నారని వీరు వెల్లడించారు. ప్రాసిక్యూటర్లు నిజాయితీపరులనీ, ఈఖ్యాతిని వారు నిలుపుకోవాలని మంత్రి ఉద్బోధించారు.

ప్రాసిక్యూటర్ల కోరికల యెడల తమకు సానుభూతి ఉన్నదని చెబుతూ కాలక్రమేణా వాటిని తీర్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.

అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ల సంఘాధ్యక్షులు శ్రీ మాణిక్యాలరావు మంత్రిని అభ్యర్థిస్తూ ప్రసంగించారు.

ప్రాసిక్యూటర్ తాను విచారించదలచిన సాక్షిని కోర్టువారు కోర్టుకు రప్పించటానికి వీలున్నా క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌లోని 251 ఎ, 244 సెక్షన్‌లను సవరించాలని ఈసమావేశం తీర్మానించింది.

మేజిస్ట్రేట్ కోర్టులో కొట్టివేయబడినకేసును సెషన్సుకోర్టులో అప్పీలు చేసేందుకు కావలసిన అధికారాన్ని పబ్లిక్ ప్రాసిక్యూటరుకు ఇవ్వటానికి వీలుగా ఇదేకోడ్‌లోని 417 వ సెక్షనును సవరించాలని కూడా తీర్మానించింది.

## భారతసేనలు తాత్కారం చేస్తున్నాయట

పాక్ ఆరోపణ: భారత వర్గాల ఖండన

న్యూఢిల్లీ, జులై 12

పాకిస్తాన్‌దళాలు కచ్‌ఒప్పందాన్ని పాటించి ఉపసంహరించుకుంటూ శేష భారతసైన్యాలు మాత్రం తాత్కారం చేస్తున్నాయంటూ పాకిస్తాన్ కావిస్తున్న దుష్ప్రచారాన్ని ఇక్కడిఅభిజ్ఞ వర్గాలవారు ఖండిస్తున్నారు.

సైన్యాల్ని ఉపసంహరించాలన్న ఆదేశం ఒప్పందం అమలులోకివచ్చిన జులై 1 నాడే జారీ అయినదనీ, ఇప్పటికే దాదాపు సేనలన్నీ వైదొలిగాయనీ చాలవరకు ఈదళాలు మునుపటి తమ స్థావరాలకు చేరుకున్నాయనీ ఈ వర్గాలు వెల్లడించాయి.

## కేరళలోని అతివాద డిటెన్యూల విడుదలకై మెమోరాండం

తిరువనంతపురం, జులై 12

జైళ్ళలో నిర్బంధితులుగా ఉన్న 140 మంది అతివాద కమ్యూనిస్టులను వెంటనే విడుదల చేయవలసిన దాదాపు మూడు లక్షల ప్రజలు సంతకములు చేసిన విజ్ఞాపన సొక్కదానిని అతివాద కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి బృందము నిన్న కేరళ రాష్ట్ర గవర్నరుకు అందజేసింది.

అరెస్టు కాబడిన కమ్యూనిస్టుల విడుదల విషయమై ఇతర రాష్ట్రములలో కూడా తగు ఆందోళన జరుగుతున్నదని అతివాద వర్గం నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ అన్నారు. వారి అరెస్టులు నిష్కారణమైనవని ప్రజలు వారిని గత ఎన్నికలలో ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవడము వల్ల ఋజువగుచున్నదని కూడా మెమోరాండంలో పేర్కొనబడింది.

జైళ్ళలో ఉన్నవారి కుటుంబ సంరక్షణకు చాలినంత ఆలవెన్సులు ఇవ్వడము లేదని, ఔషధ సదుపాయములు కలుగజేయడములేదని ఇది అమానుషమనీ కూడ ఈ విజ్ఞప్తిలో ఉంది.

## తెలంగాణలో మద్యనిషేధం

రాష్ట్రపతికి హరిజన సేవక సంఘ విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 12

ఆంధ్ర ప్రదేశ్ హరిజన సేవక సంఘానికి సంబంధించిన ప్రతినిధి వర్గం నిన్న రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్‌కు ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించింది. తెలంగాణ ప్రాంతంలో కూడా మద్యనిషేధ చట్టాన్ని వర్తింపచేయవలసిన అవసరాన్ని గూర్చి వీరి రచనలో పేర్కొన్నారు.

హరిజనులలో విద్యా వ్యాప్తిని ప్రోత్సహించటకు ప్రభుత్వ విద్యార్థి వసతి గృహాలలో హరిజనులకు ఉచిత భోజన వసతి కల్పించాలని ఈ విజ్ఞాపన పత్రంలో పేర్కొనబడింది.

ప్రస్తుతం హరిజన విద్యార్థుల కొరకు నడుపుతున్న ప్రత్యేక వసతి గృహాలను రద్దుచేసి, వాటిస్థానే, అన్ని వర్గాలకు చెందిన పేద విద్యార్థులందరికీ కలిపి, వీటిని ఏర్పాటు చేయాలని ప్రతినిధి వర్గం కోరింది.

హరిజన సేవక సంఘాధ్యక్షులు శ్రీ వేముల కూర్మయ్య, శ్రీ సర్వ శ్రీ వి. నరసింహారావు, యం.బి గౌతమ్, సాధు సుబ్రహ్మణ్యం ఇత్యాది ప్రముఖులుఈ ప్రతినిధి వర్గంలోఉన్నారు.

చంబాకవి పద్య పఠనాన్ని కూడా రాష్ట్రపతి విన్నారు.

# చూడదగిన, చూడ అనువైన నేటి భద్రాద్రి

మనరాష్ట్రంలో గోదావరినదీతీరంలో విలసిల్లుతున్న భద్రాదిక్షేత్రము ఎరుగనివారుండరు. హైదరాబాద్‌నగరానికి 200 మైళ్ళ దూరాన ఉన్న ఈ క్షేత్రానికి హైదరాబాదు నగర ప్రాచీన రాజవంశాల చరిత్రకు అవినాభావసంబంధం ఉన్నవిషయము కూడా సర్వజనవిదితమే. భద్రాచల సమీపాన "పర్ణశాల" అను ప్రదేశములో శ్రీరామచంద్రమూర్తి తన అరణ్యవాసకాలాన్ని కొంతగడిపాడనీ ఇక్కడనే సీతను రావణుడపహరించాడనీ ఐతిహ్యం. ఆకాలంలో భద్రాచలపాంతమందు భద్రుడనే రామభక్తుడుండేవాడు. అతనిభక్తికిమెచ్చి అతనికి దర్శనమిచ్చి మోక్షం సంప్రాప్తింపజేయడానికి శ్రీరామచంద్రమూర్తి ఈ ప్రాంతాలకు విచ్చేశాడంటారు. ఆ తపస్వి భక్తుని మోక్షగాథకు సూచకముగా ఈ ప్రదేశానికి భద్రాచలంఅని పేరువచ్చింది.

మనదేశంలో దేవాలయాలు వెలిసిననాటినుండి శ్రీరామార్చన ఉంటున్నది. హిందువులకు వాల్మీకి రామాయణం నైతికవేదంవంటిది. ఈ రామచరిత నే తులసీదాసు హిందీలో, కంబన్ తమిళంలో గానంచేశారు హనుమత్సమేత శ్రీ సీతారామ లక్ష్మణుల చరితను అనేకమంది గానము చేశారు. లక్షలాది భక్తులు కీర్తించి తరించారు. కబీరు, రామదాసు, త్యాగరాజు, పురందరదాసు మున్నగు వారంతా రామభక్తులే. రామభక్తి తన్మయులై వారంతా వాగ్గేయకారులైనారు.

అయోధ్యనుండి రామేశ్వరంవరకూ చూస్తే మనదేశంలో శ్రీ రామాలయాలు అనేకము ఉన్నాయి. కాని భద్రాది శ్రీరామాలయానికిఉన్న ఘనత, విశిష్టత ప్రత్యేకమైనవి. భద్రాదిని గురించిన స్థలపురాణం మనకు పురాణాల్లోను అభివర్ణితం కాలేదు. ఏ దేవతలో ఏఋషులో ఈ దేవాలయాన్ని నిర్మించారన్న ప్రథకూడా లేదు. అయోధ్యనుండివచ్చిన ఒక బైరాగి మెట్టమొదట భద్రాదిఆలయానికి మూలకర్తలని చెబుతారు గోదావరితెదురుగాఉన్న ఒకచిన్నగుట్ట మీదఆతడు నివసించి తొలుత తానుగా ఇక్కడి సీతారామ విగ్రహాల్ని మలిచి చిన్నగుడి కట్టాడట.

కాని భద్రాది ప్రాధాన్యమంతా 18 వ శతాబ్దంలో నిది. రామదాసుగా ఖ్యాతి చెందిన గోపన్న కానీపావద్ద కానిద్దారుగా ఉన్నప్పుడు అరులక్షల ద్రవ్యం వెచ్చించి ఇక్కడి భద్రాద్రిదేవునికి ఆవాసం కల్పించాడు. ఆదొక చారిత్రకభక్తగాథగా చిరస్థాయి సంతరించుకుంది. అందుకై నేరారోపణ జరిగి రామదాసు గోలకొండ కోటలో బందీకావడము శ్రీరామలక్ష్మణులే కానీపాకు దర్శనమిచ్చి రామదాసు బాకీని తీర్చడము మన దేశస్తులెల్లరూ ఎరిగిన కథ. గోలకొండ సామ్రాజ్యాన్ని కుతుబ్ షాహీ రాజులేలినప్పటి ఈ గాథకు చెందిన రామదాసు బందిఖానాను ఇప్పటికీ గోలకొండఖిల్లామీద యాత్రికులు చూడగలుగుతారు. కానీపా కానుగా గోపన్నవద్దకు వచ్చి విడిపించి రసీదిచ్చి రామాలయపూజాదికాలు వైభవోపేతంగా జరిపించడానికి ఈమహాఘటనకు నిదర్శనముగా "రామటంకాలు" పేరుతో స్వర్ణనాణెములు ముద్రించడానికి ఆమోదించినట్లు చెబుతారు. రామదాసు కానీ జైలులో గడిపిన 12 సంవత్సరాల్లో రచించిన భక్తిరసప్రధానమైన కీర్తనలు ప్రతి తెలుగువారి కుటుంబంలోను

## కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

ఫోన్ నెంబరు 42262

12-7-1965

| | |
|---|---|
| తెల్లజొన్నలు | 69-00 74-00 |
| పచ్చజొన్నలు | 62-00 64-00 |
| పసుపు | 85-119 |
| కందులుపెద్దవి | 85-00 90-00 |
| యెర్రకందులు | 75-00 76-00 |
| పెసళ్లు | 85-00 92-00 |
| మినుములు | 58-00 66-00 |
| శనిగలు | 116-118 |
| పులుపలు | 58-0 61-00 |
| బెల్లం | 33-00 45-00 |
| నజ్జలు | 80-00 85-00 |
| మిర్చి | 160-200 |
| చింతపండు | 185-200 |
| పుల్లిగడ్డ | 14-00 16-00 |
| జన్సీ గోధుమలు | 112-120 |
| యెర్రగోధుమలు | 90-95 |
| మక్కగోధుమలు | 102-104 |
| కుసుమలు | 78-00 79-00 |
| నువ్వులు | 150-185 |
| యిలాతిపలుకు చిన్నది | 115-121 |
| పెద్దది | 140-150 |
| ఆముదాలు | 85-86 |
| పత్తిగింజలు | 51-54 |
| కందిపప్పు పెద్దది | 117-121 |
| చిన్నకందిపప్పు | 100-105 |
| మినుపపప్పు | 88-89 |
| పెసరపప్పు | 115-119 |
| శనిగపప్పు | 128-138 |
| సిరిశనగపప్పు | 112-118 |
| ధనియాలు | 150-165 |
| యిలాతికాయ | 100-105 |
| తెల్ల అనుములు | 63-65 |
| దేశిమిర్చి | 132-150 |
| ఎల్లిగడ్డ | 40-70 |
| తెల్లఉల్లిగడ్డ | 18-19 |
| కాడిపసుపు | 79-80 |
| ఎర్రనువ్వులు | 150-151 |
| నూనె | 28-25 |
| కల్లిపిండి | 30-31 |
| యెరండికల్లి | 24-00 |
| ఆముదము | 18-27 |


అంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్క్సు (ప్రాజెక్టు) శాఖ

నాగార్జునసాగర్ ఎడమ కాలువ

## టెండర్ నోటీసు

నాగార్జునసాగర్ ఎడమకాలువకు సంబంధించిన యీ క్రింద ఇవ్వబడిన పనులకై రిజిష్టర్డు కాంట్రాక్టరులనుండి మరియు యింజనీరింగు సంస్థల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరములు, టెండరు పట్టికలు, ప్లానులు మొదలగునవి. పబ్లిక్‌వర్క్సుశాఖా సూపరింటెండింగ్ యింజనీర్ నాగార్జునసాగరు ఎడమకాలువ, సర్కిల్ కార్యాలయము, మిర్యాలగూడ, నల్లగొండజిల్లా, తేదీ: 21-7-65 నుండి 24-7-65 వరకు ఆఫీసు వేళలలో ఉదయము 11 గం॥ ల నుండి సాయంత్రము 4-30 గం॥ వరకు క్రింద నుదహరించిన పనుల కెదురుగా నుండు మూల్యమును, పే అండ్ అకౌంట్సు ఆఫీసర్, మిర్యాలగూడ, నల్లగొండ, జిల్లా పేరున ఒక బ్యాంక్ డ్రాఫ్టు రూపములో చెల్లించి పొందవచ్చును.

టెండరు పత్రములు కోరుతు వచ్చే దరఖాస్తులు పై కార్యాలయమునకు 17-7-65 తేదీలోగా చేరవలయును.

నోటు :- బ్యాంక్ డ్రాఫ్టులేకుండా వచ్చు దరఖాస్తులు నిరాకరించబడును.

టెండర్లు తేది: 26-7-65 3 గం॥ ల వరకు స్వీకరించబడి ఆదేరోజు సాయంత్రము 4 గంటలకు తెరువబడును.

| వ. సం. | పని వివరము | ధరావతు ధనము | పనిపూర్తి కావలసిన కాలము | టెండరు పత్రము యొక్క విలువ | కాంట్రాక్టు పద్ధతి |
|---|---|---|---|---|---|
| 1. | నాగార్జునసాగరు ఎడమకాల్వ యొక్క 1వ బ్లాక్‌లోని రాజవరము మేజరు కాలువ చైను 0.00 నుండి చైను 52.80 వరకు తవ్వుట. | రు. 2,700/- | 6 నెలలు | రు. 10/- | లంప్‌సమ్ |
| 2. | నాగార్జునసాగరు ఎడమకాల్వ యొక్క 4వ బ్లాక్‌లోని ముదిమానిక్యమ్ మేజర్ కాలువ చైను 488.00 నుండి చైను 570.00 వరకు తవ్వుట. | 2,450/- | 6 నెలలు | 10/- | లంప్‌సమ్ |

టెండర్లు యివ్వదలచినవారు ఈ క్రింద వివరించబడిన పత్రములను దాఖలుచేయవలయును:

1. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు.
2. టెండర్లు ఇవ్వదలచిన వారివద్ద పనిచేయుచున్న యంత్రముల పట్టిక.
3. ఇదివరలో పూర్తి చేసిన పనుల పట్టిక వాటి మూల్యము మరియు గడువు.
4. టెండరు దాఖలచిన వారి వద్ద పని చేయుచున్న సాంకేతిక నిపుణుల పట్టిక.

నోటు :- టెండరుకై చెల్లించిన మూల్యము ఏ పరిస్థితులలో నైనను తిరిగి యివ్వబడదు.

బి. వి. నరసింహస్వామి
సూపరింటెండింగ్ ఇంజనీర్
నాగార్జునసాగర్ ఎడమ కాలువ
మిర్యాలగూడ


# కేంద్రపరంగా ఆహార విధాన నిర్వహణ

## దేశమంతా ఒకేమండలం కావాలని శ్రీ కృష్ణమీనన్ సూచన

న్యూఢిల్లీ, జులై 12

దేశాన్ని ఎదుర్కొంటున్న అతీవ ఆహారక్లిష్టతను దాటడానికిగాను ఆహారమండలాల్ని రద్దుపరచి ఆహార విధాన నిర్వహణాధిపత్యం కేంద్రీకరించబడాలని శ్రీ వి. కె. కృష్ణమీనన్ కోరారు.

దేశప్రజలందరకూ ఆహారం అందజేయాలంటే దేశంయావత్తూ ఒకే మండలముగా పరిగణించబడాలని అప్పుడే ప్రజలందరికీ సరిగా తగురీతిని తగినంతగా ఆహారధాన్యాల పంపిణీ జరుగుతుందని శ్రీ మీనన్ అన్నారు. టోకువ్యాపారస్తులవంటి మధ్యవ్యాపారస్తులను తొలగించివేయనిదే పరిస్థితి బాగుపడేసూచనలేమి లేవనికూడా ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీ మళయాళీసంఘం ఏర్పాటు చేసిన ఒకసమావేశములో నిన్న శ్రీ కృష్ణమీనన్ ఆహార విధానాన్నిగురించి ప్రసంగించారు.

## శ్రీమతి అనితాదేశాయ్ నవల

### బిటన్‌లో ప్రచురణ

లండన్, జులై 12

"చాలా పరిచితమైన నగరమువలె ఉన్నది లండన్" అన్నారు భారతీయ నవలా రచయిత్రి శ్రీమతి అనితా దేశాయ్. వయస్సు 28 సంవత్సరాలు. తన రెండవనవల "వాయిసెస్ ఇన్ది సిటీ" ప్రచురణ సందర్భంలో మొదటిసారిగా ఆమె లండన్‌కు వచ్చినారు. ఆమె మొదటినవల 'క్రై, ది పీకాక్' 1963 లో ప్రచురితమైనప్పుడు విమర్శకుల ప్రశంసలందుకున్నది.

ఆమె గ్రంథాన్ని ప్రచురిస్తున్న పీటర్ ఓవెన్ లిమిటెడ్ యజమానులు మాత్రం 'వాయిసెస్ ఇన్ది సిటీ' కారణముగా శ్రీమతి దేశాయ్ ఉత్తమ భారతీయ రచయితలో ఒకరుకావడం మాత్రమే కాక సొంతరచనలుచేసే అంతర్జాతీయ నవలా రచయితులలో ఒకరవుతారని భావిస్తున్నారు.

ఆమె తనఅభిప్రాయాలు వెల్లడిస్తూ 'రచనలు చెయ్యాలనేకోరిక ఎప్పుడూ ఉన్నదివాకు. భారతీయ పత్రికలలో నా కథలూ, సమీక్షలూ ప్రచురితమైనయ్. నా మొదటిగ్రంథం వ్రాయడానికి మూడు సంవత్సరాలు పట్టినది. ఇప్పటి నవల వ్రాయడానికి రెండు సంవత్సరాలు పట్టినది. ఒకసారి వ్రాసిన దానిని మళ్ళీ మళ్ళీ తిరుగవ్రాస్తాను. ఇంకోపుస్తకం వ్రాస్తాను. ఇతివృత్తం భారతీయమైనదే అవుతుంది. మరినాకు తెలిసిన దేశం, నేను ప్రేమించే దేశము అదేకదా!' అన్నారు.

శ్రీమతి దేశాయ్ విద్యాశిక్షణ ఢిల్లీలో. ఇప్పుడు బొంబాయిలోఉంటున్నారు. అయిదు సంవత్సరాలవయస్సు కుమారుడూ, మూడు సంవత్సరాల వయస్సు కుమార్తెఉన్నారు. కలకత్తా వాసులైన అక్కా, చెల్లెలూ, వారిసోదరుని జీవితం... ఇతివృత్తము "వాయిసెస్ ఇన్ ది సిటీ" నవలలో.

## కళాభవన్ ప్రారంభోత్సవం

### 14 న రాష్ట్రపతిచే మూడు సాహిత్య గ్రంథాల ఆవిష్కరణ

హైదరాబాద్, జులై 12

ఆంధ్రసారస్వత పరిషత్తు ఆధ్వర్యాన జులై 14 వ తేదీ సాయంత్రం 6-30కు రవీంద్ర భారతిలో జరిగే సదస్సులో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ మూడు గ్రంథాల్ని ఆవిష్కరిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఆ గ్రంథాలు: ఉస్మానియాయూనివర్సిటీ మాజీ తమిళభాషాచార్యుడు ప్రొ॥ డి. మీనాక్షి సుందరం వ్రాసిన తమిళసాహిత్యచరిత్ర (ఆంగ్లములో), ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖాధ్యక్షులు డా॥ దివాకర్ల వెంకటావధాని వ్రాసిన తెలుగు సాహిత్య చరిత్ర (మరాఠీ అనువాదం వివేకవర్ధనీ హైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ వి. డి. తిలక్), మహారాష్ట్ర ప్రాచీన చరిత్ర (మరాఠీలో రచన ఉస్మానియాలో మాజీ మరాఠీశాఖాధిపతి శ్రీ ఆర్. ఎ. భూసారి).

అదేసదస్సులో రాష్ట్రపతి రవీంద్ర భారతి ఆవరణలో ప్రక్కనే నిర్మించబడిన "కళా భవన్"కు కూడా ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ భవనము రాష్ట్ర సాహిత్య, సంగీత నాటక, లలిత కళాశాస్త్ర అకాడమీలకు ఉద్దేశించబడింది.



## హైదరాబాద్-ఎ

బుధవారం జులై 14

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం, 7-30 శాంతా చక్రవర్తి 7-45 శంకరరావు: సితార్, 8-00 అం-వా, 8-15 యెంకిపాటలు: ఎమ్. బాల మురళీకృష్ణ, 8-30 వి. ఎస్. లక్ష్మీనారాయణన్.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము, 1-30 జానకి అయ్యర్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 కన్నడశ్రోతలకు, 2-10ఉ-వా, 2-20 శంకర్‌రావు: సితార్.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైదరాబాదు బి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ బి వలె, 7-30 చిత్రకదంబము, 8-00 నాటిక, 8-30 తెలుగుకావ్యోమే ప్రకృతి వర్ణన: భాస్కర్ రామాయణ్ మే ఉదాహరణాత్మక ప్రసంగ, (హిం-డి), 8-45 ఈమానసపుపాట 8-50 విరామ సంగీతం, 8-55 టాఫిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్ల ప్రసంగం, 10-00 నవరస్, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

## హైదరాబాదు-బి

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-30 శాంతాచక్రవర్తి, 1-40 హైదరాబాదు ఎ వలె, 2-01 శాంతాచక్రవర్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-30 సంగీత సుధ, 8-45 హైదరాబాద్ ఎ వలె, 9-15 చెప్పుకోతగ్గ వార్తలు 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 వి. ఎస్. లక్ష్మీనారాయణన్ 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. జనగణమన.

## హైద్రాబాద్-సి

245.9 మీ (1220 కిలోసై)

(వివిధ భారతి)

## విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం, 7-30 పాఠాల మునిరత్నం: వయొలిన్, 8-00 అం-వా, 8-15 లలితసంగీతం 8-30 హైదరాబాదు వలె.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము ఊహాపరిచయము: నారదునితో లిటిగెంట్, రచన: ఆర్. వి. సత్యనారాయణ, 1-00 మహిళా సమాజం, 1-30 లలితసంగీతం 1-40 హిం-వా, 1-50 తె-వా.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, నాగార్జునసాగర్ ప్రాంతములో మాగ్జిమొనిపత్తి ఉత్పత్తి ప్రసంగం, పి నాగేశ్వరరావు 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సరస వినోదిని 7-45 అజ్జేయ్ కీ కహానీ కళా ప్రసంగం (హిందీ), 7-55 విరామ సంగీత c, 8-00 ప్రణయములో ప్రళయము, నాటిక, రచన: అరిసె వెంకటేశ్వర్లు, 8-30 ఫిల్మ్ సంగీతం, 8-5 4వాద్య బృందం, 8-55 టాఫిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 ఫోకస్, 9-25 విరామ సంగీతము, 9-30 ఆంగ్లప్రసంగం, 9-45 లలిత సంగీతం, 10-00 పాఠాల మునిరత్నం, వయొలిన్, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. జనగణమన.

## కచ్ ఒప్పందం గౌరవ పూర్వకమైనదే

### ప్రధాని శాస్త్రి పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, జులై 12

భారతదేశ గౌరవ ప్రతిష్ఠలకు అనుగుణంగానే కచ్ ఒప్పందం రూపొందించబడి ఆమోదించబడిందని ప్రధాని శ్రీ లాల్ బహాదర్ శాస్త్రి నిన్న ఇక్కడ పునరుద్ఘాటించారు. అసలు రంధ్రాన్వేషణనే ఉద్దేశించినట్లు యితే ప్రపంచంలో ఏవిషయములోనయినా నెరసులెన్నవచ్చు. కచ్ ఒప్పందం ప్రకారం అప్రదేశంలో పూర్తిగా పాకిస్తాన్ దురాక్రమణ తొలగింపబడి భారతీయ పౌర అధికారుల ఆధిపత్యం నెలకొన్నదని శ్రీ శాస్త్రి వివరించారు.

లాల్‌బహదూర్ శాస్త్రి శతాబ్ద్యుత్సవాల సందర్భంగా ఏర్పాటైన జాతీయ సమైక్యతా శిబిర సప్తాహ కార్యక్రమము ముగింపువాడు ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రి నిన్న ఈవివరణ కావించారు. ఈశిబిర సప్తాహాన్ని ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ జులై 4న ప్రారంభించారు.

## శ్రీ కె.వి.ఎల్. నరసింహారావుకు యార్క్ విశ్వవిద్యాలయం స్కాలర్‌షిప్

లండన్, జులై 12

అగా, కె. ఎమ్. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిస్టరీస్ అండ్ లింగ్విస్టిక్స్‌లో పి. హెచ్. డి. పరిశోధనలు చేస్తున్న ఆంధ్రుడు శ్రీ కె. వి. ఎల్. నరసింహారావుకు యార్క్ విశ్వవిద్యాలయము స్కాలర్‌షిప్ లభించినది. శ్రీ నరసింహారావు స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం. ఆంధ్ర విశ్వవిద్యాలయం గణితం, హిందీ పట్టభద్రుడు. తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో హిందీ ఎమ్. ఎ. డిగ్రీ తీసుకున్నారు. భాషలను లోతించేపద్ధతులలోయార్క్ విశ్వవిద్యాలయంలో రెండు సంవత్సరాలు విశేషశిక్షణ పొందుతారు ఇప్పుడు.

# పూర్తిగా నూనె పరిశ్రమ జాతీయకరణ అసంభవం

## కృత్రిమంగా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రొ॥ కబీర్ హెచ్చరిక

కలకత్తా, జులై 12

దేశములోని నూనె పరిశ్రమను సంపూర్ణముగా జాతీయము చేయబోవడము లేదని నిన్న కేంద్ర పెట్రోలియమ్, రసాయన పరిశ్రమలమంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీర్ ప్రకటించారు.

నూనె పరిశ్రమను సాంతం జాతీయముచేసిన పక్షములో గుత్తాధిపత్యం ఏర్పడుతుందని, ప్రయివేటు, ప్రభుత్వ రంగాలలో ఎందులోనైనా గుత్తాధిపత్యాన్నితాను వ్యతిరేకిస్తానని ప్రొ॥ కబీర్ ఉద్ఘాటించారు.

భారతీయ నూనె కార్మికుల సంఘం (తూర్పు విభాగము) రెండవ వార్షిక సర్వసభ్య సమావేశములో ప్రొ॥ కబీర్ ప్రసంగించారు. ప్రభుత్వ రంగం నూనె శుద్ధి, వంటకము వగైరా కార్యకలాపాలను స్వయంగా చేపట్టి ఆధిపత్యం వహించే బదులు, వాటిని ప్రయివేటు సంస్థలకు ఇచ్చి పోటీద్వారా నాణ్యమైన సరకును ఉత్పత్తి చేయాలని ఉద్దేశిస్తున్నదని ఆయన వివరించారు.

నూనె శుద్ధి కర్మాగారాల విషయములో ప్రభుత్వ రంగములో మిగతా దేశాలలో కంటే అధికముగా నూనె శుద్ధి జరుగుతూవుందని, 1968లోగా మూడులో రెండు భాగాలు ప్రభుత్వ రంగములో ఈ పని సాగుతుందని, 1970-71లోగా 80 శాతములో ఈ పరిశ్రమ వృద్ధి చెందగలదని ప్రొ॥ కబీర్ వెల్లడించారు.

నూనె వంటకముకూడా వచ్చే మూడు-నాలుగు ఏళ్ళల్లో ప్రభుత్వ రంగములో 50 వంటుల దాకా పెరగగలదని, క్రమముగా ఈ వంటకము పరిశ్రమకూడా ప్రభుత్వ రంగములోనే అభివృద్ధి చెందగలదని, ప్రస్తుతము ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రపంచములోని పెద్దసంస్థల్లో ఒకటని ఈ కార్పొరేషన్ నూనె శుద్ధిని, వంటకాన్నితానేచేస్తుందని ఆయనచెప్పారు.

ప్రొ॥హుమాయూన్ కబీర్, పశ్చిమ దేశాలలో ఒకప్పుడు నూనె కంపెనీలు ఏ విధముగా కృత్రిమముగా లోటు కలిపించి భయాన్ని సృష్టించేవారో ఉదహరిస్తూ, అలాంటికృత్రిమ వ్యవహారాలు దేశములో జరగకుండా ప్రయివేటు కంపెనీలు సహాయపడాలని ఒకవేళ అలా వ్యవహరించినా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొంటుందని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వము పరిశ్రమలలో అధికారులకు, క్రింది ఉద్యోగస్తులకు విచక్షణ ఉండగూడదని. అధికారులైనాఎవరైనా ప్రభుత్వ ఉద్యోగస్తులుగానే వ్యవహరించి సామరస్యముతో పనిచేయాలని, క్రింది తరహా ఉద్యోగుల జీతాలలో కాలానుగుణముగా వృద్ధి జరిగి అధిక వేతనాలు లభించేందుకు తాను కృషి చేయగలనని ప్రొ॥కబీర్ హామీఇచ్చారు.

పశ్చిమ బెంగాల్ శాసనసభలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు ప్రసంగిస్తూ విదేశస్థులు నడుపుతున్న నూనె కంపెనీలను వెంటనే జాతీయం చేయాలని కోరారు. వాటిని మనము సమర్థవంతముగా నడుపు కోగలమని కూడ ఆయన చెప్పారు.

బలమైన కార్మిక సంఘాలను అణిచివేయడానికి ప్రభుత్వము దేశరక్షణ చట్టాన్ని దుర్వినియోగము చేస్తూ ఉందని శ్రీ బాసు విమర్శించారు.

ఈ సమావేశములో ఒక తీర్మానం చేస్తూ పెరిగిన ధరల దృష్ట్యా కార్మికుల కరువు భత్యాన్ని తగిన విధముగా పెంచాలని కోరారు. బోనస్ కమీషన్ చేసిన సిఫార్సులను ప్రభుత్వం గుర్తించాలని, రక్షణ చట్టము క్రింద అరెస్టు చేయబడిన ప్రేడ్‌యూ యన్ నాయకులను వెంటనే విడుదల చేయాలని మరో తీర్మానంద్వారా వీరు కోరారు.

## రాష్ట్ర పంచాయత్ రాజ్ ఎగ్జిక్యూటివ్ సర్వీసెస్ సంఘం

### నూతన కార్యవర్గం ఎన్నికలు

హైదరాబాద్, జులై 12

ఆంధ్ర ప్రదేశ్ పంచాయత్‌రాజ్ పరిషత్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ సర్వీసెస్ సంఘంవారు నిన్న నల్లగొండ జిల్లా పరిషత్, కార్యదర్శి శ్రీ జి. వి. రెడ్డెయ్య అధ్యక్షతన రాష్ట్ర పంచాయత్‌రాజ్ పరిషత్ కార్యాలయంలో మొదటిసారిగా సమావేశమయ్యారు.

జిల్లా స్థాయిలోవుండే పి. డి. ఓ లు కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు అధికంగా బాధ్యతలను నిర్వహించవలసివస్తున్నదని, వారికి తగిన వేతనాభివృద్ధి జరగాలని, వివిధ స్థాయిలోని వారికి సమితి, పరిషత్ స్థాయిలలో అధిక వేతనం లభించాలని ఈసంఘం వారు కోరుతూ పేకమీషన్‌కు విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

పంచాయత్‌రాజ్ ఎగ్జిక్యూటివ్ సర్వీసెస్‌కు సంబంధించిన నియమ నిబంధనలను ప్రభుత్వం త్వరగా ప్రచురించాలని, అభివృద్ధి శాఖలలో పి. ఎ. ఉద్యోగాలకు పంచాయత్‌రాజ్‌కు చెందిన ఉద్యోగులు అర్హులైనవారని, వారికోసం ఆఖాళీలను ప్రత్యేకించాలని ఈ సంఘం అభిప్రాయ పడింది.

ఆతర్వాత ఈ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది.

అధ్యక్షుడు- శ్రీమన్మద్ కృష్ణ (పంచాయత్‌రాజ్ మంత్రి పి. ఎస్.)
ఉపాధ్యక్షులు-శ్రీ డి. సాంబమూర్తి,
కార్యదర్శి- శ్రీ టి. వి. రత్నాకరరావు, సహాయకార్యదర్శి:- శ్రీ కె. వెంకటరెడ్డి.


టోసు మాస్టర్స్ క్లబ్బు

హైదరాబాద్, జులై 12

హైదరాబాదు వై. యం. సి. ఎ లోని టోస్ట్ మాస్టర్స్ క్లబ్ సభ్యులు నేడు రాష్ట్రపతిడా॥ రాధాకృష్ణన్‌ను సందర్శించారు. టోస్టుమాస్టర్స్‌క్లబ్ అధ్యక్షులు మెయినుద్దీన్ మహ్మద్, ఉపాధ్యక్షులు శ్రీ రామయ్య లతీఫ్ అహ్మద్, మాజీ అధ్యక్షులు శ్రీ అర్జున్ శర్మ సంస్థ కార్యక్రమములకు సంబంధించి వివిధ గ్రంథములనురాష్ట్రపతికి బహూకరించి, సంస్థ ఆదర్శాల్ని వివరించారు.



4వ సంయుక్తవారం

ఆలిండియా పిక్చర్స్ సమర్పించు

## సిందబాద్-అలీబాబ & అల్లాద్దీన్

(ఈస్టుమన్ కలర్)

ప్రభాత్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్

రోజు 8 ఆటలు. 8-15, 6-30, 9-30

మూవీస్ (ప్ర) లిమిటెడ్ రిలీజ్

నేడే చూడండి

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్:

## మంగమ్మ శపథం

తా॥ ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ

షీష్‌మహల్ అమీర్‌పేట్

ఆటలు: 6-00, 9-30

—ఉపా ఫిలిమ్స్ రిలీజ్

12 సంయుక్తవారం

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, బి. సరోజాదేవి, గిరిజ, రాజశ్రీ, కాంతారావు, పద్మనాభం.

సాగర్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

రోజు 8ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రామా ప్రభాత్ వరంగల్ — నిజామాబాద్

సుందర్ -ఖమ్మంమెట్

నేటి రాత్రి

మహిపత్రా షాస్ సమర్పించు:

## పూర్ణిమ

సంగీతం :

కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

తా: మీనాకుమారి, ధర్మేంద్ర, అనితాగుహ, నజీర్ హుసేన్, దుర్గాఖోటె, ప్రవీణ్‌చౌదరి, బాబ్లు, మహమూద్.

నౌరంగ్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు రీగల్ -లాతూర్

నేడే చూడండి

ఎన్. ఎ. టి. సమర్పించు:

## పాండురంగ మహాత్మ్యం

(కొత్త ప్రింటు)

తా: అంజలి, ఎన్. టి. రామారావు, నాగయ్య, శివరావు, బాలకృష్ణ, డా॥ సుబ్బారావు, పద్మనాభం.

రాహత్‌మహల్ ముషీరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

నేటినుండి గురువారం వరకు

ఉ॥ 11-15 గం.

ప్రత్యేక ఆటలు:

ఎ. వి. ఎమ్. ప్రొడక్షన్స్:

## భూకైలాస్

తా: ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు.

కమల్ -హైదరాబాద్

18 వ వారం

రీగల్ హైదరాబాద్ — అమర్ చిలకలగూడ

ఆటలు: 6-00, 9-30.

14 వ సంయుక్త వారం

జగపతి పిక్చర్స్

## అంతస్తులు

దర్శకత్వం: వి. మధుసూదన రావు. నిర్మాత: వి. రాజేంద్రప్రసాద్, బి.ఎ.

బసంత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాడి రిలీజ్




## మహబూబ్‌నగర్ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు

### వివిధ స్థాయీ సంఘాలచే నిధుల మంజూరు

మహబూబ్‌నగర్, జులై 12

31 మైళ్ళ పొడువు రోడ్డు నిర్మాణానికిగాను పూరవుజిల్లాబోర్డునిధులను ఉపయోగించే నిమిత్తం జిల్లాపరిషత్ స్థాయీసంఘం-6, జులై 9న ఒకలక్షా అరవై వేల రూపాయలను మంజూరు చేసింది. ఈ స్థాయీసంఘం సమావేశం జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్.యన్ ఆచంట అధ్యక్షతన జరిగింది.

ఈరోడ్డు నిర్మాణంవల్ల గాడిగనపల్లి, మాచారం, చేవిడి, చింతలపల్లి, పొలకంపల్లి, సూరారం, వేపూర్, జిన్నారం, కోడూరు, జమిస్తాన్‌పూర్ గ్రామాలకు రాకపోకలకు మంచి సౌకర్యము ఏర్పడుతుంది.

1965-66లో గ్రామ పంచాయితీ పథకాలకింద స్థాయీసంఘం పల్లెర్ల, గోశాఖసల్‌వాడా, పెద్దజాత్రం, చిన్నజాత్రం, అయ్యవారిపల్లి బూదిపాడ్ గ్రామాలనుకలిపే రోడ్ల నిర్మాణాన్ని కూడా మంజూరు చేశారు.

జిల్లాలో రోడ్ల అభివృద్ధి

జిల్లాలోని వివిధ రోడ్లను అభివృద్ధి పరచడానికిగాను జిల్లాపరిషత్ స్థాయీసంఘం-6 రూ. 28,60,000 లను మంజూరు చేసింది. తెలంగాణా ప్రాంతీయ అభివృద్ధి కమిటీ కేటాయించిన నిధులనుండి పై మొత్తాన్ని మంజూరు చేశారు.

ఈ రోడ్ల అభివృద్ధి కార్యక్రమము ప్రతిపాదనలను 20 సంవత్సరాల రోడ్డు అభివృద్ధి ప్రణాళిక అంతర్గతంగా సిఫార్సు చేశారు.

స్థాయీసంఘం సమావేశానికి జిల్లాకలెక్టర్ శ్రీ యస్. యన్. ఆచంట అధ్యక్షత వహించారు.

### గ్రామాలకు మంచినీటి సరఫరా పథకాలు

స్థాయీసంఘం-6 సమావేశములో 41 గ్రామ పంచాయతులకు మంచినీటి సరఫరా సౌకర్యాన్ని కలిగించడానికి 2,90,000 రూపాయలను మంజూరు చేశారు. పాలెము, గోపాల్‌పేట్ పథకాలతోపాటు ఒకలక్ష రూపాయలను కలుపుకొని బిజ్జపల్లి, కల్వకుర్తి, అమంగల్, నాగర్‌కర్నూల్, ఆత్మకూర్, కొల్లాపూర్ బ్లాక్‌లలోని నీటి సరఫరాపథకాలకుమొత్తం 16,78000 రూపాయలు ఖర్చవుతున్నది.

రిజర్వాయర్ నిర్మాణాన్ని పంపులు అమర్చే పనిని పంచాయత్‌లకు అప్పగించాలని నిర్ణయించారు. మార్చి 1966లోగా ఈ నిర్మాణ కార్యక్రమాలన్ని పూర్తవుతాయని ఆశించబడుతున్నది.

### షాద్‌నగర్ బ్లాక్‌లో మధ్యాహ్న భోజన పథకం

మధ్యాహ్న భోజనాల పథకాన్ని అమలుపరచిన గ్రామాల్లోని 50 శాతం పాఠాలలో ఖర్చుకుగాను షాద్‌నగర్ పంచాయత్ సమితి స్థాయీసంఘం-3 తమవంతు మొత్తం రు. 2850 రూపాయలను మంజూరు చేసింది.

## భాషా సమస్యపై శ్రీ ఉపాధ్యాయ అభిప్రాయం

జబల్పూర్, జులై 12

భాషాసమస్యమీద కాంగ్రెసు అనుసరిస్తున్న విధానాన్ని భారతీయ జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ విమర్శిస్తూ పరిపాలనారంగంలోను విద్యా వ్యవహారాలలోనూ ఇంకా ఇంగ్లీషు భాష కొనసాగుతున్నందుకు విచారం వ్యక్తపరిచారు. కాంగ్రెసు కార్యవర్గము తన తీర్మానంలో కేంద్రప్రభుత్వ వ్యవహార నిర్మాణానికి ఆంగ్లభాషను నిరవధికంగా అనుమతించిందనీఇది తిరుగమనచర్యఅనీఆయనవ్యాఖ్యానించారు.

యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్ పరీక్షలు అన్ని ప్రాంతీయ భాషలలో నిర్వహింపబడాలని జనసంఘము కోరుతున్నదన్నారు.

త్రిభాషాసూత్రాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ హిందీ, సంస్కృతం, ప్రాంతీయ భాష నేరడం ఈ సూత్రంకింద్రికి రావాలనీ తర్వాతదశలో ఏదయినా ఒక విదేశీ భాషను ఐచ్ఛికంగా నేర్చుకోవచ్చునని అన్నారు.

అణ్వస్త్రము తయారుచేసినంత మాత్రాన దానికయ్యే వ్యయాన్ని భారతదేశము భరించలేదని వాదించడము సరికాదనీ దేశరక్షణ కోసము భారతదేశము అణ్వస్త్రాన్ని తయారు చేస్తే ఆ ధయిర్యాన్ని ఊతగాగొని ప్రజలుకూడా ఎంతో చేయూత నివ్వగలుగుతారనీ శ్రీ ఉపాధ్యాయ భావించారు.

నాగరాష్ట్రసమస్యను ప్రస్తావించి ఆయన నాగరాష్ట్ర శాంతి సంఘ సభ్యుడు మైకేల్ స్కాట్‌ను బ్రిటన్‌కు పంపించివేయాలని కోరారు.

## ఐన్‌గూరియన్ వర్గం బహిష్కరణ

టెలవివ్, జులై 12

డేవిడ్ బెంగూరియన్. ఆతని అనుయాయులు మాపై పార్టీ నుండి బహిష్కరించబడ్డారు.

గత రాత్రి మాపై పార్టీ కేంద్ర కమిటీ 6 గంటలసేపు వివాదగ్రస్త వాతావరణంలో సమావేశం జరిపింది.

వచ్చే పార్లమెంటు ఎన్నికల విషయమై వివాదం పెరిగి ప్రత్యేక జాబితాను బలపరిచేవారిని పార్టీ నుండి బహిష్కరిస్తూ తీర్మానించబడింది. డేవిడ్ బెంగోరియన్‌వర్గం ప్రత్యేక జాబితాను కోరుతున్నది. ఈ తీర్మానానికి అనుకూలముగా 203 ఓట్లు, వ్యతిరేకంగా 9 ఓట్లు వచ్చాయి. 29 మంది ఓటు చేయలేదు.

బెంగూరియన్, ఎష్కోల్ మధ్య నెలరోజులుగా రాజకీయ వివాదం చెలరేగుతున్నది.

## రాష్ట్రమంతటా పూర్తి మద్యనిషేధం

### ముఖ్యమంత్రికి సర్వోదయ ప్రముఖుల మహజరు

హైదరాబాదు, జులై 12

శ్రీ సాధుసుబ్రహ్మణ్యం, శ్రీ జి. మాణిక్యారావులు ముఖ్యమంత్రిని జూన్ 29న కలిసి రాష్ట్రమందంతట మద్యనిషేధాన్ని అమలుపరచవలసిన ఆవశ్యకతను గురించి ఒక మహజరు సమర్పించారు. తెలంగాణాతో సహా రాష్ట్రమందంతట సంపూర్ణమద్యనిషేధాన్ని అక్టోబరు 2వ తేదీ గాంధీ జయంతి నుండి అమలుజరుపవలెనని ఆ మహజరులో ఉంది. శ్రీ ప్రభాకర్, శ్రీ ఉమ్మెత్తల కేశవరావు, శ్రీ కోదండరామిరెడ్డి, శ్రీ కోదాటి నారాయణరావు మొదలగువారు ఆ మహజరుపై సంతకాలు చేశారు.

### బిటిష్ సర్వోదయవాదికి వీడ్కోలు

ఇంగ్లండునివాసి ప్రసిద్ధ సర్వోదయవాది బర్మింగ్‌హాం యూనివర్సిటి ప్రొఫెసర్ అయిన అస్టర్‌గార్డు ఉస్మానియా యూనివర్సిటీలో తన పని ముగిసినందున తిరిగి ఇంగ్లండు వెళ్ళిపోతూవున్న సందర్భంలో సేవాగాంధాస్తవ్యులు, మహాత్మాగాంధీ అనుచరులు అయిన శ్రీ ధోత్రే అధ్యక్షత తన వీడ్కోలుసభ గాంధీభవనములో జూన్ 27న జరిగింది. ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షులు శ్రీ ప్రభాకర్ పొద్దార్. అస్టర్‌గార్డును గురించి మాట్లాడుతూ ఇంగ్లండు నివాసి శ్రీ గార్డు గాంధీసిద్ధాంతాలయెడ అమిత విశ్వాసము కలిగినవ్యక్తి ఆయని, బర్మింగ్‌హాం నుండి ఉస్మానియా యూనివర్సిటికి వచ్చి భారతదేశంలో సాగుతూవున్న సర్వోదయఉద్యమాన్ని గురించి రిసర్చి చేసి మహద్గ్రంథం వ్రాస్తూ వున్నారని చెప్పారు. అస్టరీ గార్డు మాట్లాడుతూ భారతదేశము మహాత్మాగాంధీ, వినోబాల నాయకత్వంకింద ప్రపంచానికి నూతన సర్వోదయ శాంతిమార్గాన్ని చూపించిందని యీనాడు భారతదేశములో సర్వోదయ ఉద్యమం విచిత్రమైన ఒడుదుడుకులకు లోనవుతూ వున్నదని వివరించుతూ ఇంగ్లండు చేరుకోగానే తాను రచించుటకు పూనుకొన్న భారతసర్వోదయ ఉద్యమానికి సంబంధించిన రిసర్చి గ్రంథం ప్రకటిస్తానని వెల్లడించారు.

....

### గాంధీ స్మారకనిధికి కొత్త కార్యదర్శి

మధ్యప్రదేశ్ సర్వోదయ మండల్ కార్యదర్శి భూమిశాంతి అను హిందీ వారపత్రికా సంపాదకుడు, అనేక నిర్మాణకార్యక్రమసంస్థలతో సంబంధం కలిగివున్న శ్రీ దేవేంద్రకుమార్ గుప్త అఖిలభారతగాంధీ స్మారక నిధికి కార్యదర్శిగా నియమించబడ్డారు. ఆగస్టు 15వ తేదీన ఢిల్లీవెళ్ళి ఆయన చార్జి తీసుకొంటారని తెలుస్తూవుంది.

—....

## "ఆహార ధాన్యాల స్వేచ్ఛా వ్యాపారపు రోజులు గతించాయి"

### భారతఆహారసంస్థఅధ్యక్షులు శ్రీ పాయ్‌వెడి

త్రివేండ్రం, జులై 12

ఆహార ధాన్యాలలో స్వేచ్ఛా వ్యాపారం సాగించే రోజులు గతించాయని భారతాహార సంస్థ అధ్యక్షులు శ్రీ టి. వి. పాయ్ అన్నారు.

దక్షిణ ఆహార మండలాన్ని తిరిగి ఏర్పాటు చేస్తారా అన్న పత్రికావిలేఖరుల ప్రశ్నకు సమాధానమిస్తూ వీరీ విషయాన్ని వెల్లడించారు. ఆహార ధాన్యాల కొరత-చాలా కాలం ఉంటుందని, అందుచేత ఆహార ధాన్యాన్ని శాస్త్రీయ పద్ధతులపై నిలవచేసి, సక్రమంగా పంపిణీ చేయటానికి తగిన ఏర్పాట్లు అవసరమనీ ఆయన తెలిపారు.

నిర్మాణ పద్ధతిలో మనం కృషిచేస్తేనే గాని ఈ అవరోధాన్ని దాటలేమని అన్నారు.

అసలు సమస్య ఆహార ధాన్యాల్లో స్వేచ్ఛా వ్యాపారం సాగనీయటమా లేదా అన్నది కాదనీ, ఉన్న దానిని సక్రమంగా పంపిణీ చేయటమనీ శ్రీ పాయ్ పేర్కొన్నారు.

ఆహారకార్పొరేషన్ నియమనిబంధనలకు లోబడి, ప్రైవేటువ్యాపారులు సహకార సంస్థలు కార్పొరేషన్ ఏజంట్లుగా వ్యవహరించవలసిన అవసరము వున్నదని కూడా ఆయన అన్నారు.

ప్రస్తుతం దక్షిణాదిలో ఆహార కార్పొరేషన్ కార్యకలాపాలు పరిమితమైనాయనీ, త్వరలో యితర ప్రాంతాలకు - మధ్యప్రదేశ్, ఒరిస్సా పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు విస్తరిస్తాయని వీరు వెల్లడించారు.

బెంగుళూరులో జరుగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో నిశ్చయించేట్లయితే, తమ సంస్థ కార్యకలాపాలు దేశమంతటికీ విస్తరించుతాయని కూడా శ్రీ పాయ్ చెప్పారు.

## లేఖిని

### బి.ఓ.ఎల్.కు ఎం.ఏ. స్థాయి కల్పించాలి

ఆర్యా!

ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం బి.ఓ.ఎల్. మొదలగువానిని చదువు విద్యార్థులకు నెలకు రు. 60 చొప్పున స్కాలర్‌షిప్ ఇచ్చునటులేర్పాటు చేసినది.

కాని ఈసానుభూతి సరిగా వినియోగ పడుట లేదని తెలుపదగినంతగా లేదని తెనుగు భాషను అభ్యసించువారలకు 'స్కాలర్‌షిప్' లనిచ్చుట ఏమంత సామంజస్యము! తెనుగు భాషాభ్యయనము చేయువారి సంఖ్య ఎందుకు తగ్గుచున్నది. దానికి మూలమేమి? అని ఆలోచింపవలయును. అసలు యే చదువు కైనను భవిష్యత్ జీవనోపాధికి తగిన సౌకర్యములు, అవకాశములున్న విద్యార్థులు తామే ముందుకువత్తురనుటలో సంశయము లేదు. మామూలుగా బి.ఏ, బి.ఎస్సిలు చదివిన వారికి కేవలము ఉపాధ్యాయ వృత్తియే ఆధారము కాదు; సరిగదా వారికి ఇతర ఉద్యోగములు దానికి తగుమార్గములు గలవు. కానితెనుగు పండితులకు అట్టి అవకాశములు లేవు. బి.ఏ., బి.ఎస్సి లలో క్లాసు రానివారు ఇతర ఉద్యోగావకాశముల వినియోగించుకొనజాలనివారు మాత్రమే ఉపాధ్యాయవృత్తికి వత్తురు. ప్రాచ్యభాషా పరీక్షలయందు ప్రథమ శ్రేణిలోఉత్తీర్ణుడయిన అభ్యర్థిగూడ తెనుగు పండితుడు కావలసినదే గదా! కావునఇతర ఉపాధ్యాయులకన్న తెనుగు పండితులకు అధిక సౌకర్యములు కలిగించి తగిన వేతనము లొసంగుట సముచితముగా నుండునని భావన. కానిచదువు సమయమున స్కాలర్‌షిప్‌ల నొసంగి తరువాత (ఉద్యోగదశయందు) వారి జీవనమును దుఃఖభాజనము చేయుట శ్రేయస్కరముగా నుండదుగదా!

ఇంతకుపూర్వము తెనుగు సంస్కృతము రెంటియందర్హతగల వారికి మూడు ఇంక్రిమెంట్లు ఇచ్చెడివారు. ఇప్పుడు గూడ 180-250 స్కేలులో నుండి సంస్కృతాంధ్రభాషల యందు అర్హతగలవారికి మూడు ఇంక్రిమెంట్లు ఈయవలసినదని ప్రభుత్వంవారు ఆదేశించారు. కాని పూర్వము ఈమూడు ఇంక్రిమెంట్లు ఇచ్చినను తరువాత ఈ ఇంక్రిమెంట్లు ఆగునవి కావు. కాని యిప్పుడు మాత్రము ఈ మూడు యింక్రిమెంట్లు మూడు సంవత్సరముల వరకు అపినట్లుగా పై. జి. ఓ. కు వివరణము చేయబడినది. ఇది తెనుగు పండితులకు సౌకర్యము కలిగించుటయా! లేకఉన్న వానిని తీసివేయుటయా! సంస్కృతాంధ్రములయందర్హతగలవారికి ఈ ఇంక్రిమెంట్లిచ్చుట సంస్కృతభాషకు గూడ సేవచేసిన యట్లుగు చున్నది గదా! సంస్కృతమునకు ఎట్టి సదుపాయములు సౌకర్యములులేని మనరాష్ట్రమున ఇదికొంత సాహాయ్యకారి యగుచున్నది.

అసలు జిల్లా పరిషత్తులయందేమి డి. పి. ఐ. మొదలగు ఆఫీసులయందేమి. అధికారులు, ఉద్యోగులుతెలుగు పండితుల ఎడ ఎడబెగని నిర్లక్ష్యము నిరాదరణ చూపుట శోచనీయము. ఒక జిల్లాపరిషత్తువారు తాము ప్రకటించిన యోగ్యతలు కలవారికి వారిచే ప్రకటింపబడిన స్కేలు చాలకాలమున కిచ్చినారు. ఆయభ్యర్థి సంస్కృతాంధ్రములయందర్హత కలిగి మూడు యింక్రిమెంట్లకయి అభ్యర్థించగా నీకిచ్చిన స్కేలు తగ్గింపగలమని బెదిరించుచు కఠోర సమాధాన మొసంగిరి. ఒకరేమో ఈమూడు ఇంక్రిమెంట్లు రెండు ఓరియంటల్ టైటిల్ హోల్డర్లకు మాత్రమే అని ఉన్నది. బి. ఓ. యల్. డి/గీ కావున డి/గీహోల్డర్స్‌కు ఇయ్యమని అనెదరు. ఈవిధమగు ఉదాహరణలుకొల్లలు. ఈ కార్యాలయములయందుండు ఉద్యోగులకు తెనుగు డి/గీలు- వానియోగ్యతలు మున్నగు వాని పరిచయమేమాత్రముండక పోవుటయేగాక చెప్పిన వినరుతమకుతోచదు తోచిన విషయమేవారు చెప్పిన దేనికి సంబంధించినదికాదు, ఇది నేటితెనుగు పండితులదుస్థితి.

ఈవిధముగనే పండిత శిక్షణ కలవారికి గూడ మూడు ఇంక్రిమెంట్లు ఈయవలయునని ఉన్నది. మరియు పండిత శిక్షణ రెండు డి/గీలుకలవారికి ఆరు ఇంక్రిమెంట్లు యిచ్చుట న్యాయమయియుండగా ఇచ్చుటలేదు.

ఇంతకు బి. ఓ. యల్. డి/గీదేనికి సమానము? సంస్కృత బి. ఓ. యల్. ను కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖవారు యం. ఏ. డి/గీకి సమానముగా నిర్ణయించినారు. ఆవిధముగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు తెలుగు బి. ఓ. యల్. ను యం. ఏ. సమానముగా ఎందుకు నిర్ణయించగూడదు? ఒకమారు డి. పి. ఐ. వారు ప్రకటించిన ట్యూటర్ ఉద్యోగమునకు (అర్హత డి/గీ మాత్రమే) బి. ఓ. ఎల్.లో ఉత్తీర్ణుడయిన అభ్యర్థి అభ్యర్థించగా నీకర్హతలేదని సమాధానము వచ్చింది. ఈవిధముగనున్న తెనుగు పండితుల స్థితిని పరిశీలన మొనరించి ముఖ్యమంత్రిగారే స్వయముగ బి. ఓ. ఎల్.ను ఎం ఏ. సమానముగపరిగణన చేసి, ఆంధ్రభాషా పండితుల భవిష్యత్ జీవనమునకుత్తమ మార్గ దర్శకులై చిరస్మరణీయులగుదురని వినయపూర్వకముగ ప్రార్థించుచున్నాము.

ఇట్లు

బి. రామారావు హైదరాబాదు 32

12-7-1965

## 'నడక' నాలుగుగండాల లాభం

### వర్షపు జల్లులో పోటీ పందెం

మ్యూనిచ్, జులై 12

వర్షఋతువు ప్రారంభం కావటము వల్ల కాలు బయటపెట్టటానికే జంకుతుంటారు కొందరు. ఏ వేళప్పుడు చూచినా, రోడ్లన్నీ నిర్మలముగా వుంటాయి. ఎక్కడో దూరంగా కనిపించే ఒకటి, రెండు గొడుగులు, ఆ గొడుగులను తడిపేసేతుంపర జల్లుల దృశ్యం ఎంతో మనోహరంగా వుంటుంది. ఇలాంటి వాతావరణంలోకి ఒకవాటి తెల్లవారుఝామున నాలుగున్నరకి వున్నట్టుండి వందమంది హడావుడిగా వచ్చారు. ఇంకావస్తూనే వున్నారు. ఆరుగంటలయేసరికి వీరిసంఖ్య వేలల్లో వెళ్ళింది. గొడుగులువేసికొనినడుస్తునకి వీరుఎంతోవుత్సాహంవ్యక్తపరచారు.

మొత్తం 8,184 హాజరయిన యీ సందర్భం 'నడక' పోటీ. వీళ్ళంతా ఆ పందెంలో పోటీ చేసిన వారే. వీరిలో 5580 మందికి బంగారు పతకాలు లభించాయి. మరి కొందరు వెనుకపడ్డారు. కొందరు తోవ తప్పక నష్టపడివున్నారు. ఈపోటీలో మామూలు నడకతోపాటు గింకుతూ నడవటము మొదలయినవి కూడా నిర్వహింపబడ్డాయి.

ఇలా జరగటం ప్రతి ఏటా ఆచారమే. మ్యూనిచ్‌లో వార్తాపత్రిక ఒకటి ఇలాంటి పోటీలను గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నది. ప్రతి ఏటా అసంఖ్యాకులయిన ప్రజలు ఇందులో పాల్గొంటూ వుంటారు. ఈ సంవత్సరం మట్టుకు కొన్ని కారణాలవలన పాల్గొనే వారి సంఖ్యను పదివేలకు మాత్రమే తగ్గించారు. అందమైనదుస్తులూ, మధ్యమధ్యలో ఉత్సాహంకొసంపుచ్చుకోటానికి కానింత బీరూ తీసికొని, బుల్లి కారుమీద వచ్చేరు చాలా మంది పోటీదారులు.

పోటీలలో పాల్గొన్నవారిలో అన్ని వయస్సులవారూ, అన్ని తత్వాల వారూ వున్నారు. ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లు మొదలు పైటీ పాంట్‌లు, టీటలు స్టయిల్ జట్టుకలిగిన కుర్రకారు వరకూ ఇందులో పాల్గొన్నారు

ఇలాంటి వాటిల్లో జర్మన్‌లుఎంతో పరదాచూపుతూ వుంటారు. కొందరు తమ నిత్యకృత్యాలయినవుద్యోగాలను సైతం మానివేసి, వీటి కోసమే వెళుతూ వుంటారు. జీవితంలో సుఖ సంతోషాల నిచ్చే "నడక" వ్యాపకం చాలా అవసరం అని వీరి వివరణ.

ఇలాంటి పోటీలు, ఆకర్షణలు పశ్చిమ జర్మనీలో విరివిగా ఏర్పడుతుంటాయి. ఎంత వర్షమైనా, ఎంత చలి అయినా ప్రజలు పట్టించుకోకుండా వెళుతూవుంటారు. ప్రభుత్వానికి కూడా యిలాంటి వాటిల్లో ఆదాయము, ఇతర లాభాలూ వున్నాయి.

—.... (యు.పి.ఎస్.)

## తలవంపులమారి పనియట

### కచ్ ఒప్పందానికి వ్యతిరేకంగా జనసంఘం ఉద్యమం

జబల్పూరు, జులై 12

భారతీయ జనసంఘము జాతీయ కార్యవర్గము కచ్ ఒప్పందాన్ని పాకిస్తాన్ దురాక్రమణపట్ల భారత ప్రభుత్వపు తలవంపులమారి పని అని వ్యాఖ్యానిస్తూ తీర్మానించింది. ఏదో నైతికతను గురించి ఆలోచనలకు పోకుండా ఆ ఒప్పందాన్ని రద్దుపరచాల్సిందిగా జనసంఘము భారత ప్రభుత్వాన్ని కోరింది. జరిగిన పొరబాటును దిద్దుకోడానికి ప్రభుత్వము పూనుకోకుంటే ప్రజలే ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాల్సి వస్తుందనీ జనసంఘము తన తీర్మానములో పేర్కొన్నది.

నిన్నటితో ముగియవలసిన జనసంఘము జాతీయ కార్యవర్గ సమావేశం నేటి ఉదయము ముగిసింది.

కచ్ ఒప్పందానికి వ్యతిరేకంగా జనసంఘం తన కార్యక్రమాన్ని కూడా ఈ కార్యవర్గ సమావేశంలో రూపొందించింది. తొలుత ప్రదర్శనలు, తర్వాత సంకల్ప సప్తాహోద్యమము, ఆపైన కోర్టుల్లో రిట్ దరఖాస్తులు మున్నగునవి ఉద్దేశించబడ్డాయి. పార్లమెంటులో కచ్ ఒప్పందంధ్రువీకరణకు వచ్చినప్పుడు ఇతర పక్షాలతోకలిసి జనసంఘము ఎదిరించదలిచింది.

సంకల్పసప్తాహోద్యమం జులై 23 నుండి ప్రారంభమై ఆగస్టు 1 న లోకమాన్యతిలక్ జయంతి వరకూ సాగుతుంది. ఆగస్టు16న పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైనప్పుడు పెద్దపెట్టున ప్రదర్శనలు ఉద్దేశించబడుతున్నాయి. పార్లమెంటుకు మెమోరాండం సమర్పిస్తారు. కేంద్రమంత్రులు ఎక్కడ పర్యటనలకు వెళ్ళినా నిరసన ప్రదర్శనలు జరిపించడానికి కూడా భారతీయజనసంఘం తలపెట్టింది.

పండితుల స్థితిని పరిశీలన మొనరించి ముఖ్యమంత్రిగారే స్వయముగ బి. ఓ. ఎల్.ను ఎం ఏ. సమానముగపరిగణన చేసి, ఆంధ్రభాషా పండితుల భవిష్యత్ జీవనమునకుత్తమ మార్గ దర్శకులై చిరస్మరణీయులగుదురని వినయపూర్వకముగ ప్రార్థించుచున్నాము.

ఇట్లు

బి. రామారావు హైద్రాబాదు 32

12-7-1965

## లీడ్స్ టెస్టు మ్యాచ్

### 2వ ఇన్నింగ్స్‌లో న్యూజీలాండ్ 86/3

లీడ్స్, జులై 12

ఇంగ్లాండు-న్యూజీలాండు క్రికెట్ జట్లకుమధ్య యిక్కడ జరుగుతున్న మూడవ టెస్టు మ్యాచ్‌లో నేడు న్యూజీలాండుజట్టు ఫాలో ఆన్ అయి లంచ్ విరామ సమయానికి మూడు వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ ఓటమిని తప్పించుకోవాలనుంటే న్యూజీలాండు ఇంకా 267 పరుగులు చేయవలసి ఉంటుంది. కాబట్టి దీనికి ఇన్నింగ్స్ పరాజయం అనివార్యము కావచ్చు.

ఇంగ్లాండు తొలుత బ్యాటింగ్ ప్రారంభించి 4 వికెట్ల నష్టానికి 546 పరుగులుచేసి డిక్లేర్ చేసింది.

న్యూజీలాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 193 పరుగులు మాత్రం చేయగలిగింది.

### మద్రాసులో చదరంగం పోటీలు

మద్రాసు, జులై 12

అరవ జాతీయ చదరంగం చాంపియన్ షిప్ పోటీలు ఈ సంవత్సరం డిసెంబరులో మద్రాసులోరాష్ట్రసంఘ ఆధ్వర్యంలో జరుగుతాయి.

మద్రాసులో జాతీయ చదరంగం పోటీలు జరగడం ఇదేప్రథమం.

### రహీంట్రాఫీ ఫుట్‌బాల్ టోర్నమెంటు

హైద్రాబాద్, జులై 12

గోపామహాల్ పోలీసు స్టేడియములో సికింద్రాబాద్ బ్లూస్ - హైద్రాబాద్ రోవర్స్ జట్లకు మధ్య జరిగిన రహీంట్రాఫీ ఫుట్‌బాల్ టోర్నమెంటు మ్యాచ్‌లో మొదట పేర్కొన్న జట్టు రెండు గోల్స్‌చేసి అంటే అధిక్యంతో విజయం పొందింది. గోల్స్ సగటు సంఖ్య ప్రాతిపదికపై బ్లూస్‌జట్టు ఇప్పటికి తృతీయ స్థానంలో ఉంది.

జి.ఖానా మైదానములో జరిగిన మరో మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ సచివాలయం జట్టు సిటీ కళాశాల పూర్వ విద్యార్థులజట్టును ఒకే ఒక గోల్‌తో ఓడించింది. ఆట ఉత్తరార్ధం 25వ నిమిషంలో ఇన్‌సైడ్ లెఫ్టు అహ్మదుల్లా ఈగోల్‌ను సాధించాడు.

## రంజీట్రాఫీ దక్షిణ మండలం మ్యాచులు

మద్రాసు, జులై 12

రంజీట్రాఫీ (దక్షిణ మండలం) కమిటీ నిన్న ఇక్కడ సమావేశమై 1965-66 వ సంవత్సరానికి వివిధమండలాల జట్లకుమధ్యపోటీలకొరకు 'డ్రా' జరిపింది. 'డ్రా' ఫలితాలు ఈవిధంగా ఉన్నాయి:

65 నవంబరు 26,27,28 వ తేదీలలో ఆంధ్ర-హైదరాబాదు జట్లకు మధ్య హైదరాబాదులో.

నవంబరు 27,28,29 లలో- కేరళ-మైసూరు జట్లకు- బెంగుళూరులో.

డిసెంబర్ 4,5,6 లలో మద్రాసు-కేరళ జట్లకు మద్రాసులో.

డిసెంబర్ 10,11,12 లలో మద్రాసు-ఆంధ్ర జట్లకు విశాఖపట్నంలో.

డిసెంబరు 11,12,13 లలో హైదరాబాదు-మైసూరుజట్లకు హైదరాబాదులో.

డిసెంబరు 18,19,20 లలో ఆంధ్ర-మైసూరు జట్లకు అనంతపురంలో.

జనవరి 2,3,4 లలో కేరళ-ఆంధ్ర జట్లకు ఎర్నాకులంలో.

జనవరి 9,10,11 లలో మద్రాసు-మైసూరు జట్లకు బెంగుళూరులో.

కమిటీ సమావేశానికి శ్రీయుతులు గులామ్ అహమద్ (హైదరాబాదు), పి.ఎస్. సుబ్బయ్య విశ్వే (ఆంధ్ర) ఎస్. శ్రీరామన్ (కేరళ-మద్రాస్)లు హాజరయ్యారు.

### వెస్టిండీస్ స్వల్పవ్యవధిపర్యటనకు కూడా స్వస్తి

బెంగుళూరు, జులై 12

వెస్టిండీస్ క్రికెట్‌జట్టు భారతదేశములో కొద్దికాలంపాటు పర్యటించడానికి వీలుగా రూపొందించబడిన సవరించిన కార్యక్రమాన్ని కూడా కర్మాన్ని కూడా ఆర్థికమంత్రిత్వశాఖ అంగీకరించలేదు. విదేశీ మారకం క్లిష్టత దృష్ట్యా సవరించిన ప్రతిపాదనకూడా ప్రభుత్వం ఆమోదించలేనట్లు విచారం ప్రకటిస్తూ ఆర్థికమంత్రిత్వశాఖ నుంచి భారత క్రికెట్ కంట్రోలుబోర్డు అధ్యక్షుడు జరోడా మహారాజాకు తంతి వచ్చింది.

లండన్‌లో జరిగే ఇంపీరియల్ క్రికెట్ కాన్ఫరెన్సుకు హాజరుకావడానికి వీలుగా జరోడా మహారాజాకూ బోర్డు కార్యదర్శి శ్రీ చిన్నస్వామికీ అవసరమైన విదేశీమారకాన్ని మాత్రం ఆర్థికమంత్రిత్వశాఖ విడుదల చేసింది.

### వింబ్డన్ పోటీలలో కానింకా పాల్గొనదలుచున్నట్లు కృష్ణన్ ప్రకటన

లండన్, జులై 12

ఇటీవల జరిగిన వింబుల్డన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలో మూడవరౌండులో ఓడిపోయిన మనప్రపంచ భారతీయ ఆటగాడు శ్రీ రామనాథన్ కృష్ణన్ ఇక్కడ ప్రచురింపబడే "ఇండియన్ విక్లీ" పత్రికా ప్రతినిధి కిరిపిన ఇంటర్వ్యూలో మాటాడుతూ తాను వింబుల్డన్ పోటీనుంచివిరమించుకుంటున్నట్లు వెలువడిన వార్తలు యదార్థం కావనీ "భారతదేశం కోరినంతకాలము తాను తన దేశానికి ప్రాతినిధ్యం వహించగలననీ అన్నారు.

శ్రీకృష్ణన్ వయస్సు 28 సంవత్సరాలు. ఇప్పటికి 18 పర్యాయాలు ఆయన వింబుల్డన్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు.

### మద్రాసు ఫుటుబాల్ టోర్నమెంటు

మద్రాసు, జులై 12

ఇక్కడ ఈనెల12వతేదీన ప్రారంభమయ్యే 8 వ మద్రాసు ఫుట్‌బాల్ టోర్నమెంటులో పాల్గొనడానికి 20 స్థానిక జట్లతో సహా 29జట్లు ఎంట్రీలు పంపాయి. ఆంధ్రా ఫుట్‌బాల్ సంఘం (హైదరాబాదు) కూడా దరఖాస్తు చేసింది.

## పిల్లలకు "పళ్లు" ప్రమాదకరం

హేంబర్గు, జులై 12

మంచిమంచి పండ్లుతింటే పెద్దవారికి ఆరోగ్యకరమే కాని, పిల్లలకు మంచిది కాదని అంటూ పశ్చిమ జర్మనీలో డాక్టరుడాల్ఫ్ మేనర్టు ఇవటిల ఆశ్చర్యకరమైన ఒక ప్రకటన వెలువరించారు.

పసిపిల్లలు ఎక్కువగా పండ్లు తింటే వారి బరువు కూడా కావలసిన దానికంటే ఎక్కువవుతుందట. ఈనాడు పశ్చిమ జర్మనీలోని ప్రతి ఇద్దరిలో ఒకరు 'ఎక్కువ బరువు'ను కలిగినవారే డా॥ మేనర్టు యీ విషయమై ప్రత్యేకంగా పరిశోధనలు కూడా జరిపారు. ఇలాంటి స్థితిలో పిల్లలకు ఎక్కువగా పండ్లు ఇవ్వటం మంచిది కాదంటారాయన.

పిల్లలకు బలవర్ధకరమైనఆహారాన్ని ఇవ్వాలనీ అది వారి మేధాస్సును పెంపొందించేలావుండాలనిపశ్చిమజర్మనీ పాఠశాలలు యత్నిస్తున్నాయి.

(యు.పి.ఎస్)

.....

## గ్రామదాన పునర్నిర్మాణానికి 25 గ్రామాల ఎన్నిక

హైదరాబాద్, జులై 12

భూదానోద్యమ సందర్భములో భారతదేశమందంతటాలభించిన వేలాది గ్రామాలలో మొత్తము 25 గ్రామాలను పునర్నిర్మాణం చేసేందుకు నిర్ణయము జరిగి అస్సాములో అయిదు, బెంగాల్‌లో రెండు, బీహారులో నాలుగు, మహారాష్ట్రలో మూడు, ఒరిస్సాలో ఆరు, రాజస్థాన్‌లో రెండు, ఆంధ్రదేశంలో ఒకటి, తమిళనాడులో ఒకటి, గుజరాత్‌లో ఒకటి మొత్తము 25 గ్రామాలను అందునిమిత్తము ఎన్నుకొనేందుకయి నిశ్చయించారు. ఆ గ్రామాలలో వ్యవసాయాభివృద్ధి, గ్రామపరిశుభ్రము, పశుపోషణ, గోసంరక్షణకార్యక్రమాల విషయమైకూడా శ్రద్ధవహిస్తారు. ఖాదీసంస్థలు, గాంధీ స్మారకనిధి, వార్ ఆన్ వాంట్, హరిజన సేవక సంఘం మొదలగు నిర్మాణ కార్యక్రమ